Designated Officer	K. Chandrashekhar	Naib Tahsildar, Gundlapally	Tahsil Office, Gundlapally	8074676580	Gundlapally Mandal
Designated Officer	S. Govardhan Reddy	Naib Tahsildar, Chandampet	Tahsil Office, Chandampet	9542579958	Chandampet Mandal
Designated Officer	MD. Isaq	Naib Tahsildar, Nampally	Tahsil Office, Nampally	8498832747	Nampally Mandal
Designated Officer	MD. Arshad	Naib Tahsildar, Chinthapally	Tahsil Office, Chinthapally	9985324305	Chinthapally Mandal
Designated Officer	MD. Fareeduddin	Naib Tahsildar, Gurrampode	Tahsil Office, Gurrampode	9581572572	Gurrampode Mandal
Designated Officer	J. Tarakaraman	Naib Tahsildar	Tahsil Office, Marriguda	90107233745	Marriguda Mandal
Designated Officer	Md. Madar Hussain	Naib Tahsildar	Tahsil Office, Ghattuppal	9985385638	Ghattuppal Mandal

Sd/- Electoral Registration Officer, Warangal-Khammam-Nalgonda Graduates' Constituency &Additional Collector, Nalgonda

(మిగతా 12వ పేజీలో..)

సాక్షి
హైదరాబాద్
శనివారం । 30 । డిసెంబర్ । 2023



అమీర్‌పేట మెట్రో స్టేషన్‌లో గోల్డ్ ఏటీఎం

మెట్రో రైలు ప్రయాణికులకు గోల్డ్ ఏటీఎం సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రయాణికుల సౌకర్యార్థం 'గోల్డ్ సిక్కా' కంపెనీ అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో శుక్రవారం మొదటి గోల్డ్ ఏటీఎం కంపెనీ సీఈఓ తరుజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వెర్షన్‌తో ఏటీఎం నుండి కొనుగోలుదారు వీలును బట్టి గోల్డ్ లేదా సిల్వర్ కాయిన్స్ కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. డెబిట్, క్రెడిట్, యూపీఐ ద్వారా కొనుగోలు చేసుకునే వీలుందని చెప్పారు. త్వరలో మన దేశంతో పాటు విదేశాల్లో 2 వేల నుంచి 3 వేల ఏటీఎంలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రష్యా, అమెరికా వంటి దేశాల నుండి ఆర్డర్లు వస్తున్నాయని వివరించారు. వైజాగ్‌లోని బ్యూటీ వరల్డ్ ఏ సంస్థతో మొదటి ఏటీఎంకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి, సినీ నటుడు అనంత్, సంస్థ ప్రతినిధులు అంబికా బర్మన్, ఫణి ప్రతాప్, యుగ టెక్నాలజీ ప్రతినిధి డా.ప్రవీణ్ పాల్గొన్నారు. – అమీర్‌పేట

4.98 లక్షలు

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీ పరిధిలో శుక్రవారం అభయహస్తం కింద వివిధ గ్యారంటీల కోసం 3,13,226 దరఖాస్తులందాయి. ఇప్పటి వరకు మొత్తం 4,98,428 దరఖాస్తులందాయి.

జోన్	శుక్రవారం	మొత్తం
ఎల్‌బీనగర్	41639	69393
చార్మినార్	76379	115418
ఖైరతాబాద్	48856	77532
కూకట్‌పల్లి	58723	95188
శేరిలింగంపల్లి	27525	43713
సికింద్రాబాద్	53589	86902
కంటోన్మెంట్	6515	10282
మొత్తం	313226	498428

ఇతర అవసరాల కోసం రెండు రోజుల్లో వెరసి మొత్తం 71,325 దరఖాస్తులందాయి.

హెవీ రష్

అటు గ్యాస్ కనెక్షన్‌దారుల కేవైసీ...ఇటు ఆధార్ కార్డు అప్‌డేషన్..మరోవైపు ప్రజాపాలనలో అభయహస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణ కారణంగా నగరంలో కాలనీలు, వార్డులు కిక్కిరిసిపోతున్నాయి. శుక్రవారం కూడా అభయహస్తం దరఖాస్తులు భారీ సంఖ్యలో వచ్చాయి. ఇక గ్యాస్ కనెక్షన్ కేవైసీ చేసుకునేందుకు వినియోగదారులు భారీ సంఖ్యలో గ్యాస్ ఏజెన్సీల ఎదుట క్యూకట్టారు. ఆధార్ అప్‌డేట్ కోసం కూడా వివిధ ఆధార్ సేవా కేంద్రాలు, ఈ సేవ సెంటర్ల వద్ద పడిగాపులు కాశారు. – సాక్షి,స్టాఫ్ ఫొటోగ్రాఫర్



ముసారంబాగ్ మెట్రో స్టేషన్‌లోని ఆధార్ సేవా కేంద్రంలో రద్దీ



గోషామహల్ పరిధిలోని ఆగాపురలో ప్రజాపాలనకు హాజరైన జనం



గ్యాస్ కనెక్షన్ కేవైసీ కోసం మలక్‌పేటలో ఓ గ్యాస్ ఏజెన్సీ ముందు బారులు

న్యూస్‌రీల్

ఫీవర్‌లో మూడు కోవిడ్ పాజిటివ్ కేసులు

నల్లకుంట: నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో మూడు కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. శుక్రవారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో మొత్తం 31 మంది అనుమానితుల నుంచి శాంపిల్స్ సేకరించి ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా వారిలో ముగ్గురికి పాజిటివ్‌గా తేలిందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వీరిలో ఒకరు అనారోగ్యంతో ఫీవర్ ఆసుపత్రికి వచ్చిన వ్యక్తి కాగా మిగిలిన ఇద్దరు నగరంలోని ఓ యూపీహెచ్‌సీ నుంచి వచ్చిన వారి శాంపిల్స్ అని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నారు. ప్రస్తుతం ముగ్గురు కూడా హోం ఐసోలేషన్‌లో ఉన్నారని చెప్పారు. రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా వైరస్ మరింతగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

డ్రగ్స్ పట్టివేత



నిందితుడు శివరాంపూర్ బాబు కిరణ్

ఫిలింనగర్: నూతన సంవత్సరం సందర్భంగా పబ్‌ల వద్ద డ్రగ్స్ విక్రయించేందుకు బెంగళూరు నుంచి వచ్చిన యువకుడిని ఫిలింనగర్ పోలీసులు పక్కా సమాచారంతో అరెస్ట్‌చేసి మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరు నగరంలోని నల్లూరహల్లి కాలనీలో నివసించే శివరాంపూర్ బాబు కిరణ్ (26) క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఈజీమనీ కోసం అలవాటుపడి కొంత కాలంగా బెంగళూరులో డ్రగ్స్ కొనుగోలుచేస్తూ వివిధ ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. ప్రస్తుతం నూతన సంవత్సర హంగామా చోటు చేసుకోవడం..హైదరాబాద్‌లో డ్రగ్స్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూ. 6 వేలకు గ్రాము చొప్పున 20 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను తీసుకొని గురువారం ఉదయం ట్రైన్‌లో హైదరాబాద్‌కు వచ్చాడు. ఇక్కడ రూ.8 నుంచి 10 వేలకు గ్రాము చొప్పున విక్రయించేందుకు ప్రణాళిక వేసుకొని గురువారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని పబ్‌ల వద్ద తిరిగాడు. శుక్రవారం మధ్యాహ్నం కూడా డ్రగ్స్ తీసుకొని విక్రయించేందుకు జూబ్లీహిల్స్‌కు ఫిలింనగర్ నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు సదరు వ్యక్తిని పట్టుకొని తనిఖీలు చేయగా 20 గ్రాముల ఎండీఎంఏ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. ఫిలింనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కులగణనపై రాహుల్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

కాచిగూడ: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా జనగణనలో కుల గణన చేపడతామని ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఓబీసీ ప్రధాని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోదీ బీసీ కులగణనను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణనను తామే చేపడతామని ప్రకటించడం హర్షించదగ్గ పరిణామమని, దీనిపై బీజేపీ ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. కులగణనపై చాలా స్పష్టమైన వైఖరితో ఉన్న రాహుల్ గాంధీకి దేశంలోని 60 శాతం బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కుల గణన చేపట్టే పార్టీకే పార్లమెంట్ ఎన్నికలలో బీసీల మద్దతు ఉంటుందని తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్ నేత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

2024 డీజే జేజే

సిటీలో న్యూఇయర్ జోష్

'డీజే కిమ్..డెక్‌లను తిప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఆమె ఎలక్ట్రిఫయింగ్ బీట్‌లతో రాత్రంతా మిమ్మల్ని నిర్విరామంగా డ్యాన్స్ చేయిస్తారు' గచ్చిబౌలిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరుగనున్న న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులు ఇస్తున్న హామీ ఇది. నగరం ఆదివారం కొత్త సంవత్సరానికి జేజేలు పలకనుంది. నగరంలో ఉన్న డిస్క్ జాకీలు పూర్తిగా తమ తమ సంగీతాస్త్రాలతో సిద్ధమైపోగా వీడియో జాకీ (వీజే)లు వినోదాన్ని పంచనున్నారు. ఇక రేడియో చానెల్స్ ద్వారా పేరొందిన రేడియో జాకీ (ఆర్‌జె)లు సైతం తోడు కలుస్తుండడంతో సిటీజనులు మ్యూజిక్‌కి 'జే'జే...అననున్నారు. –సాక్షి, సిటీబ్యూరో

- దేశ, విదేశీ డీజేల రాకతో కదం తొక్కనున్న సంగీతం
- స్కిట్స్, స్టాండప్ కామెడీలతో వినోదం
- క్యాంప్‌ఫైర్స్, స్టే టెంట్స్‌తో సరికొత్త ఒరవడి
- చారిటీ ఈవెంట్‌కూ తెరదీసిన గేటెడ్ కమ్యూనిటీ

నగరంలో గతంతో పోలిస్తే మరీ ఉధృతంగా ఉందని చెప్పలేకపోయినా...నూతన సంవత్సర వేడుకల జోష్ బాగానే ఉంది. మరోసారి సిటీ మ్యూజిక్ కిక్‌తో న్యూ ఇయర్‌కు స్వాగతం పలకనుంది. నగరవ్యాప్తంగా పబ్స్, క్లబ్స్, కాఫీషాప్స్, ఫంక్షన్ హాల్స్, రిసార్ట్స్..అని తేడా లేకుండా ప్రతీ చోటా ఈవెంట్స్ జరుగుతున్నాయి. వాటిలోని కొన్నింటి వివరాలు...విశేషాలు...

- హైటెక్‌సిటీలోని క్లౌడ్ డైనింగ్ రెస్టారెంట్‌లో రోల్ రిడా, డీజే చైతు, అరియానా గ్లోరీ దామిని భట్ల, సయ్యద్ సోహెల్ వంటి సెలబ్రిటీలు సందడి చేయనున్నారు..
- మాసాయిపేటలోని సాఫ్రాన్ వ్యాలీ రిసార్ట్స్‌లో అంతర్జాతీయ డీజే లియా లిస్సే సిటీ డీజే ఎస్‌తో కలిసి మ్యూజిక్ హోరు పంచనున్నారు. టీవీ స్టార్ పాండు మాస్టర్ డ్యాన్స్‌తో పాటు క్యాంప్‌ఫైర్, డేరాల్లో బస, జంగిల్ ట్రెక్కింగ్ స్టే టెంట్లు కూడా అందుబాటులో ఉన్నాయి
- బేగంపేట్‌లోని కంట్రీ క్లబ్ ఢిల్లీకి చెందిన మ్యూజిక్ బ్యాండ్ ద్వారా న్యూ ఇయర్‌కి స్వాగతం చెబుతోంది.
- బేగంపేటలో హాకీ స్టేడియంలో 'మిస్టికల్ బీట్స్' ఈవెంట్‌లో లండన్‌కు చెందిన డీజేలు ఆండ్రా స్విట్స్ విల్లా ఫేం డీజే సోనాలి కత్యాల్‌లు హైలెట్‌గా నిలవనున్నారు.
- కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో సెలబ్రిటీ డీజే షారోన్ తళుక్కుమననున్నారు.
- హెచ్‌సీసీ గండిపేట్, ఓరోలాన్స్ అండ్ కన్వెన్షన్‌లో థియరీ రాక్ బ్యాండ్ సందడి చేయనుంది.
- మెయినాబాద్ కంట్రీసైడ్ రిసార్ట్స్‌లో సంగీతం, సెల్ఫీ బూత్‌లు, ఫుడ్ స్టాల్స్, బాణసంచా, స్పిన్నిన్ వైట్జ్ రాక్ ప్రదర్శనతో న్యూ ఇయర్ జోష్‌ను పంచుకోనుంది.
- షామీర్‌పేట్‌లోని సెలబ్రిటీ రిసార్ట్స్‌లో రాహుల్ సిప్లిగంజ్‌తో పాటు ఫ్రాన్స్ డిజె అమండా కార్టా సంగీతాన్ని పరుగులు పెట్టించనున్నారు.
- మాదాపూర్‌లోని ప్రిజం క్లబ్ సర్కస్ 3.0ని సమర్పిస్తోంది. సెవెన్, అలీ మర్చంట్, డిజె కవాల్ తదితరులతో సర్కస్–థీమ్ తో నిర్వహించే ఈ ఈవెంట్ యువతను ఉర్రూతలూగిస్తుందని నిర్వాహకులు హామీ ఇస్తున్నారు.
- హైటెక్స్‌లోని ఎగ్జిబిషన్ సెంటర్‌లో క్యాప్రిసియో బ్యాండ్ ప్రదర్శన, గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్, అంతర్జాతీయ కళాకారులైన సమ్‌థింగ్ ఫిష్ రోమియో బ్లాంకోలతో పూర్తిస్థాయి ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా అలరించనుంది.
- మాదాపూర్‌లోని డిస్ట్రిక్ట్ 150 సినాప్సిస్ ఈవెంట్ నిర్వహిస్తోంది. ఇక్కడ లైవ్ బ్యాండ్‌తో పాటు స్టాండ్‌–అప్ కామెడీ ని జత చేస్తున్నారు.

సేవకూ సై..

గేటెడ్ కమ్యూనిటీ న్యూ ఇయర్ పార్టీలో ఓ చారిటీ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. అవసరార్థుల సేవ కోసం విరాళాలు సేకరించేందుకు న్యూ ఇయర్ వేడుకను వేదికగా చేసుకుంటున్నారు. మియాపూర్‌లోని దివ్యశ్రీ శక్తి గేటెడ్ కమ్యూనిటీ ఈ తరహా వేడుకకు తెరతీసింది.





35 ఎకరాల్లో నైట్ క్యాంపింగ్

వికారాబాద్‌లోని అనంతగిరి పర్వతాల్లో డెక్కన్ ట్రైల్స్ ఆహ్లాదభరిత ఈవెంట్ నిర్వహిస్తోంది. విశాలమైన 35 ఎకరాల స్థలంలో నైట్ క్యాంపింగ్, టెంట్స్‌లో బస, డీజే సంగీతంతో పాటు ట్రెక్కింగ్ వంటి సాహసక్రీడలు జత చేసిన వినోదభరిత వేడుకకు స్వాగతం పలుకుతోంది. ఈ తరహా వేడుక నగరవాసులకు కొత్తదనం పంచుతుందనడంలో సందేహం లేదు.

'లైట్' తీసోవద్దు!

ప్రయాణంలో వాహనం లైట్ ఆర్పితే ప్రమాదమే..

- మంచుతో రహదారి భద్రతకు ముప్పు
- కొద్దిరోజులుగా దట్టంగా కమ్ముకుంటున్న పొగమంచు

సాక్షి, సిటీబ్యూరో: కొద్ది రోజులుగా రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట రహదారులు రక్తమోడుతున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో, ప్రత్యేకంగా హైవేలపైన ఇటీవల జరిగిన ప్రమాదాల్లో పలువురు వాహనదారులు మృత్యువాత పడ్డారు. మరికొందరు గాయపడ్డారు. ఉదయం పూట మంచుకురిసే వేళలోసరైన జాగ్రత్తలు పాటించకుండా వాహనాలు నడపడం వల్లనే తెల్లవారు జామున ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు రహదారి భద్రతా నిపుణులు చెబుతున్నారు. కొద్దిరోజుల నగర శివారు ప్రాంతాల్లో ఓ కారు ఆగి ఉన్న లారీని ఢీకొడంతో కార్లో ప్రయాణం చేస్తున్న వాళ్లు కొందరు చనిపోయారు. పొగమంచు దట్టంగా అలుముకొని ఉండడంతో డ్రైవర్ ఆగి ఉన్న లారీని గుర్తించలేకపోయినట్లు రవాణాశాఖ అధికారులు తెలిపారు. కొద్ది రోజులుగా ఉదయం వేళల్లోనే చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. చలితో పాటు మంచు కూడా కురుస్తూండడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. ఈ క్రమంలో హైవేలపైన వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.



'లైట్' వెలగాల్సిందే...

- దట్టమైన పొగమంచు కమ్ముకొని ఉన్న సమయంలో వాహనాలను నడిపేటప్పుడు కచ్చితంగా ఫాగ్‌లైట్లు వెలుగుతూనే ఉండాలి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం ఉంది.
- రాత్రి వేళల్లో హైబీమ్ లైట్లకు బదులు లోబీమ్ లైట్లను వినియోగించాలి.
- ప్రధాన రహదారుల మధ్యలో ఉండే డివైడర్లను గమనించకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు పొంచి ఉన్నట్లే. ఇలాంటి రహదారులపైన ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీ కొనే అవకాశం తక్కువగానే ఉండొచ్చు. కానీ సరైన వెలుతురు లేకపోవడం వల్ల డివైడర్లే మృత్యుఘంటికలు మోగించే ప్రమాదం ఉంది. పొగమంచు కమ్ముకొని ఉన్నప్పుడు లైట్లు ఆర్పినా, కాంతి తక్కువగా ఉన్నా డివైడర్లను గుర్తించడం కష్టం.
- సాధారణంగా హైవేలపైన కార్లు, ఇతర అన్ని రకాల వాహనాలు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో వెళ్లేందుకు అనుమతి ఉంటుంది. కానీ తెల్లవారు జామున 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల కంటే వేగం దాటకుండా వాహనాలను నడపాలని ఆర్టీఏ అధికారులు సూచిస్తున్నారు.

వెనుక లైట్లు వెలగాలి...

- రోడ్డు పక్కన బండి నిలిపి ఉంచినప్పుడు హెడ్‌లైట్‌లతో పాటు, వెనుక లైట్లు కూడా వెలుగుతూ ఉండాలి. దీనివల్ల ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. నిలిపి ఉంచిన వాహనం ఉనికిని ఈజీగా గుర్తించేందుకు అవకాశం లభిస్తుంది.
- అలాగే వాహనం చుట్టూ రేడియం టేప్ తప్పనిసరి. దీనివల్ల మంచు కురిసే సమయంలోనూ వాహనం ఉనికి తెలుస్తుంది. చాలా వరకు వాహనదారులు ఈ చిన్న నిబంధనను పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. తెల్లవారు జామున జరిగే ప్రమాదాల్లో డ్రైవర్లు నిద్రమత్తులో ఉండడం కూడా మరో కారణం. సాధ్యమైంత వరకు ఉదయం 4 గంటల నుంచి 6 గంటల వరకు వాహనాలను నడపకపోవడమే మంచిది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

- పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు ఎంతో అప్రమత్తంగా ఉండాలి. ఆసమయంలో రోడ్డు మధ్యలో వాహనం నడపడం కంటే ఎడమవైపు నెమ్మదిగా వెళ్లడం మంచిది. వేగాన్ని కూడా 50 కిలోమీటర్ల నుంచి ఇంకా తగ్గించి నడపాలి.
- సాధారణంగా ఉదయంపూట ప్రయాణం ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఆ సమయంలో ఏదో ఒక సంగీతం వింటూ బండి నడుపుతారు. ఈ ధోరణి ప్రమాదకరమని అధికారులు హెచ్చరిస్తున్నారు.

జీహెచ్‌ఎంసీ 'పాలకమండలి' ఎప్పుడో?

నెలలు గడుస్తున్నా జరగని సమావేశం

- స్టాండింగ్ కమిటీ లేక.. పాలకమండలి లేక ఇబ్బందులు



సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీలో ప్రస్తుతం విచిత్ర పరిస్థితి నెలకొంది. వివిధ పనులు, ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసే స్టాండింగ్ కమిటీ మనుగడలో లేదు. పాలక మండలి సర్వసభ్య సమావేశం నాలుగునెలలు గడిచిపోయినా జరగలేదు. దీంతో కొత్త ప్రాజెక్టులు, పనులు మంజూరయ్యే పరిస్థితి లేకుండా పోయింది. జీహెచ్‌ఎంసీలో రూ.2 కోట్ల వరకు పనులకు నిధుల మంజూరు అధికారం కమిషనర్‌కు ఉండగా, గత కమిషనర్ దాన్ని జోనల్ కమిషనర్లకు బదలాయించారు. స్టాండింగ్ కమిటీకి రూ.3 కోట్ల వరకు నిధుల మంజూరు అధికారం ఉంది. రూ.3 కోట్లకు మించి రూ.6 కోట్ల వరకు పాలకమండలి ఆమోదంతో ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంటుంది. దీంతో వివిధ ప్రాజెక్టుల పనులు మంజూరయ్యే పరిస్థితి లేదు. కొత్త స్టాండింగ్ కమిటీ నవంబర్‌లోనే కొలువు దీరాల్సి ఉండగా ఇంతవరకు ఎన్నికల నోటిఫికేషన్ కూడా వెలువడలేదు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తన నిబంధనల నేపథ్యంలో ఖాళీ అయిన స్టాండింగ్‌కమిటీకి తిరిగి ఎన్నిక జరగలేదు. ఎన్నికలు ముగిసిపోయినా ఇంత వరకు నోటిఫికేషన్ వెలువడలేదు. మరోవైపు, పాలకమండలి సర్వసభ్య సమావేశం ప్రతి మూడు మాసాల కోమారు జరగాల్సి ఉండగా గత ఆగస్టు తర్వాత తిరిగి ఇప్పటి వరకు నిర్వహించలేదు. గతంలో జరిగిన రెండు సమావేశాలు సైతం తీవ్ర గందరగోళాలు, నిరసనలతో ముగిశాయి.రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జీహెచ్‌ఎంసీ బడ్జెట్ సైతం నవంబర్‌లో స్టాండింగ్ కమిటీ ఆమోదం పొంది.. జనవరి రెండో వారంలోగా పాలకమండలి ఆమోదం పొందాలి. ఓవైపు స్టాండింగ్ కమిటీ ఎన్నిక జరగక, మరోవైపు పాలకమండలి సమావేశం జరగక ప్రస్తుతం ఎలాంటి కొత్త పనులూ మంజూరయ్యే పరిస్థితి లేకుండా పోయింది.

ప్రభుత్వం ఏర్పాటుతో..

మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ స్థానే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ప్రభుత్వ ప్రాధాన్యతలేమిటో తెలియదు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన మునిసిపల్ పరిపాలనశాఖ స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉండటంతో జీహెచ్‌ఎంసీపై సమీక్ష జరిగితే కానీ ప్రభుత్వ ప్రాధాన్యతలేమిటో..జీహెచ్‌ఎంసీ పాలనలో ఎలాంటి మార్పులుంటాయో తెలిసే వీలుంది. ఈలోగా ఉన్నతాధికారుల బదిలీలు జరుగుతాయనే ప్రచారం ఉంది. బదిలీల తర్వాతే సమీక్ష ఉండొచ్చంటున్నారు. పాలకమండలి లేకపోతే స్పెషల్ ఆఫీసర్ పాలన ఉంటుంది. అలాంటి సందర్భాల్లో స్పెషలాఫీసర్ నిర్ణయాలే అంతిమం. కానీ పాలకమండలి ఉండి కూడా సమావేశాలు జరగని, నిధులు మంజూరు కాని విచిత్ర పరిస్థితి జీహెచ్‌ఎంసీలో బహుశా ఇదే మొదటిసారి.

'డ్రింకే' కాదు డ్రగ్సూ పట్టేస్తారు!

- జర్మనీలో తయారైన అత్యాధునిక పరికరాలు
- మూడు కమిషనరేట్లకు 25 చొప్పున జారీ
- డిసెంబర్ 31 నుంచి వినియోగానికి నిర్ణయం



డ్రగ్ డిటెక్టర్స్ ఖరీదు చేసిన టీఎస్ నాబ్

సాక్షి, సిటీబ్యూరో: 'డ్రగ్ ఫ్రీ తెలంగాణ' సాకారంలో భాగంలో పోలీసు విభాగం అనేక చర్యలు తీసుకుటోంది. మాదకద్రవ్యాల తయారీ, రవాణా, విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటి వరకు డ్రంక్ డ్రైవింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టిన అధికారులు ఇప్పుడు 'డ్రగ్ డ్రైవింగ్'కు చెక్ చెప్పాలని నిర్ణయించారు. డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపే వారితో పాటు కొన్ని సందర్భాల్లో ఇతర అనుమానితులను గుర్తించడానికి డ్రగ్ డిటెక్టర్స్ సమీకరించుకున్నారు. జర్మనీ నుంచి ఖరీదు చేసిన ఈ అత్యాధునిక పరికరాల్లో 75 పరికరాలను తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (టీఎస్ నాబ్) అధికారులు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండలకు అందించారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

ఇప్పటి వరకు అదే పెద్ద ప్రహసనం...

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల కంటే సిటీలోనే మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువని పోలీసు విభాగం సైతం అంగీకరిస్తున్న అంశం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండల్లో నమోదవుతున్న కేసులు సైతం దీన్నే స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడి రోడ్లపై రాత్రి వేళల్లో చోటు చేసుకుంటున్న ప్రమాదాల్లో డ్రంక్ డ్రైవింగ్‌తో పాటు డ్రగ్ డ్రైవింగ్ వల్లా జరుగుతున్నవి ఉన్నాయని చాలా రోజులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. 2011 తర్వాత బ్రీత్ ఎనలైజర్లు పెద్ద సంఖ్యలో అందుబాటులోకి వచ్చాయి. అప్పటి నుంచి డ్రంక్ డ్రైవింగ్‌కు తేలిగ్గా గుర్తిస్తున్నా...డ్రగ్ డ్రైవింగ్ విషయంలో ఇలాంటిది సాధ్యం కావట్లేదు. ప్రమాదకారకులతో పాటు అనుమానితులనీ తీసుకువెళ్లి రక్త నమూనాలు సేకరించి పరీక్షించడం అన్ని సందర్భాల్లోనూ సాధ్యం కావట్లేదు. డ్రైవర్ నిషాలో ఉన్నప్పటికీ బ్రీత్ ఎనలైజర్లు క్లీన్‌చిట్ ఇచ్చిన సందర్భాలూ ఉన్నాయి. ఇలా జరగడానికి డ్రగ్ డ్రైవింగే కారణమని భావిస్తున్నారు. పార్టీలపై పోలీసులు దాడి చేసినప్పుడూ అక్కడ మాదకద్రవ్యాలు దొరికితే తప్ప డ్రగ్ పరీక్షలు సాధ్యం కావట్లేదు.



అబౌట్ కిట్స్ చూపిస్తున్న టీఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

రెండు రకాలైనవి 120 కొనుగోలు...

ఇలాంటి సందర్భాలతో పాటు న్యూ ఇయర్ పార్టీల నేపథ్యంలో వినియోగించడానికి జర్మనీలో తయారైన అత్యాధునిక డ్రగ్ డిటెక్టర్లను టీఎస్–నాబ్ అధికారులు ఖరీదు చేశారు. శ్వాస ద్వారా డ్రంక్ డ్రైవర్లను గుర్తిస్తున్నట్లు లాలాజలం ద్వారా స్పాట్‌లో పరీక్షించే డ్రాగర్ కిట్స్ 20, మూత్రం ద్వారా పరీక్షలు చేసే అబౌట్ కిట్స్ 100 ఖరీదు చేశారు. ఈ 120లో 75 మూడు కమిషనరేట్లకు, మిగిలినవి రాష్ట్రంలోని ఇతర కమిషనరేట్లు, జిల్లాలకు అందించారు. ట్రాఫిక్ జంక్షన్లు, చెకింగ్ పాయింట్లతో పాటు అనుమానిత ఫామ్‌హౌస్‌లు, పబ్స్ తదితర ప్రాంతాల్లో డ్రాగర్ కిట్స్ వినియోగించి అక్కడిక్కడే పరీక్షలు చేయనున్నారు. కీలక సందర్భాలతో పాటు అవసరమైన వారికి మాత్రమే అబౌట్ పరీక్షలను వైద్యుల సమక్షంలోనే నిర్వహించనున్నారు. ఈ కిట్స్ డ్రాగర్ కిట్స్ కంటే కచ్చితమైన ఫలితాలు ఇవ్వడంతో పాటు ఇవి న్యాయస్థానంలోనూ ఆధారాలుగా ఉపకరించే నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ అత్యాధునిక కిట్స్ గంజాయి, కొకైన్, బ్రౌన్ షుగర్ సహా మొత్తం 12 రకాలైన మాదకద్రవ్యాలను గుర్తించడానికి ఉపకరిస్తాయి. డిసెంబర్ 31 రాత్రి తనిఖీల్లో వీటిని వినియోగించడానికి మూడు కమిషనరేట్లకు చెందిన అధికారులు సమాయత్తం అవుతున్నారు.

3న సినీనటుడు బ్రహ్మానందానికి స్వర్ణ కంకణ ప్రదానోత్సవం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

గన్‌ఫౌండ్రీ: ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ రాఘ సప్త స్వరం 35వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందానికి జీవిత సాఫల్య పురస్కారంతో పాటు స్వర్ణ కంకణాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు వి.ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. జనవరి 3వ తేదీన రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పార్లమెంటు సభ్యులు కె.లక్ష్మణ్, రఘురామరాజు, టర్కీ ప్రభుత్వ కన్సల్ట్ జనరల్ యల్మాన్ ఒకన్, సినీ నటుడు మురళీమోహన్‌లతో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు.

స్టాండర్డ్స్ క్లబ్స్ ద్వారా విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు

బీఐఎస్ మెంటార్ల శిక్షణ సదస్సులో వక్తలు



సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థులకు భారతీయ ప్రమాణాలు, నాణ్యతపై అవగాహన కల్పించేందుకు విద్యా సంస్థల్లో భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) ఏర్పాటు చేసిన స్టాండర్డ్స్ క్లబ్ ద్వారా విస్తృత ప్రయోజనాలున్నాయని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణాలోని పలు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో బీఐఎస్ ఏర్పాటు చేసిన స్టాండర్డ్ క్లబ్స్ బాధ్యులకు రెండురోజుల శిక్షణ సదస్సు శుక్రవారం హైదరాబాద్‌లో ముగిసింది. సదస్సు ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా సాంకేతిక విద్యాశాఖ బోర్డు కార్యదర్శి పుల్లయ్య, బీఐఎస్ సౌత్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యూఎస్‌పీ యాదవ్, సాంకేతిక విద్యాశాఖ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఏ స్వామి హాజరయ్యారు. స్టాండర్డ్ క్లబ్స్ బాధ్యులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన భవితను అందించే ఇలాంటి కార్యక్రమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. భారతీయ ప్రమాణాలు, నాణ్యతపై విద్యార్థి దశలోనే స్పష్టమైన అవగాహన కల్పించడం ద్వారా భావితరాలకు నాణ్యమైన సమాజం ఏర్పడుతుందని సాంకేతిక విద్యాశాఖ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఏ స్వామి అభిప్రాయపడ్డారు. అనంతరం బీఐఎస్ డీడీజీఎస్ యూఎస్‌పీ యాదవ్ మాట్లాడుతూ.. నిత్య జీవితంలో కీలక భూమిక వహిస్తున్న భారతీయ ప్రమాణాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు బీఐఎస్ విస్తృత కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే బీఐఎస్ స్టాండర్డ్ క్లబ్స్ విద్యార్థుల్లో కొత్త నైపుణ్యాలను రూపొందించేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.

బీఎండబ్ల్యూ కారు బీభత్సం



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లో గురువారం అర్ధరాత్రి బీఎండబ్ల్యూ కారు బీభత్సం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. బొజ్జ వెంకట నాగసాయి లిఖిత్ అనే మెడిసిన్ విద్యార్థి తన నలుగురు స్నేహితులతో కలిసి టిఫిన్ చేసేందుకు అర్ధరాత్రి కారులో వచ్చాడు. టిఫిన్ చేసి జూబ్లీహిల్స్ రోడ్ నెం. 10 మీదుగా వెళుతుండగా అతి వేగ కారణంగా కారు అదుపుతప్పి ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ సమీపంలోని జీహెచ్ఎంసీ పార్కు ప్రహరీని ఢీకొట్టి అందులో ఉన్న ఓ చెట్టును కూడా ఢీకొట్టడంతో ముందుభాగం నుజ్జునుజ్జైంది. ఈ ధాటికి చెట్టు కూలిపోయింది. ఘటనకు కారకుడైన లిఖిత్‌తో పాటు అందులో కూర్చున్న నలుగురు యువకులకు జూబ్లీహిల్స్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. శ్వాస పరీక్షల్లో ఎవరూ మద్యం సేవించలేదని నిర్ధారణ అయింది. లిఖిత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితకు వేధింపులు

నిందితుడిపై కేసు నమోదు

బంజారాహిల్స్: పెళ్లికి ముందు ఉన్న పరిచయాన్ని ఆసరాగా చేసుకొని ఓ యువకుడు వివాహితను వేధిస్తున్న ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలివీ... జూబ్లీహిల్స్ రోడ్ నెం. 10లోని స్రవంతి నగర్‌లో నివసించే యువతి(19)కి గత జూన్‌లో వివాహం జరిగింది. పెళ్లికి ముందు నవీన్ అనే యువకుడితో సన్నిహితంగా ఉండేది. అయితే వివాహం అయిన తర్వాత కూడా నవీన్ ఆమె ఇంటికి వేధిస్తున్నాడు. తనతో ఉన్న ఫొటోలను భర్తకు చూపిస్తానని బ్లాక్‌మెయిల్ చేయసాగాడు. ఈ విషయం తెలియడంతో భర్త ఆమెను పుట్టింట్లో వదిలేశాడు. పుట్టింటికి వెళ్లిన తర్వాత కూడా నవీన్ నుంచి వేధింపులు ఆగకపోవడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిథమ్ నిధులు దుర్వినియోగం

డైరెక్టర్ చిన్నంరెడ్డిపై ఆరోపణలు

- రూ.13 కోట్ల నిధుల దుర్వినియోగం
- లీజుల రద్దుతో సంస్థకు భారీ నష్టం
- నిధులు లేక జీతాలివ్వలేని పరిస్థితి
- సస్పెండ్ చేసి విచారణ చేయాలని ఉద్యోగుల డిమాండ్
- ప్లకార్డులతో నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నిథమ్ ఉద్యోగులు

గచ్చిబౌలి: హోటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ రంగంలో అంతర్జాతీయ స్థాయి శిక్షణకు మారుపేరుగా ఉన్న నిథమ్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) నిధులను సంస్థ డైరెక్టర్ చిన్నం రెడ్డి దుర్వినియోగం చేశారని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, ఉద్యోగులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గచ్చిబౌలిలోని నిథమ్ క్యాంపస్ ఎదుట ఉద్యోగులు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్నంరెడ్డికి నిథమ్ డైరెక్టర్‌గా అర్హత లేదని స్క్రూటినీ కమిటీ తిరస్కరించినా గత ప్రభుత్వం ప్రత్యేక జీఓ నెం.118 ద్వారా 2015లో పదవీ కాలం, వేతన వివరాలు లేకుండా శేరి చిన్నం రెడ్డిని నిథమ్ డైరెక్టర్‌గా నియమించిందన్నారు. ఆయన ఒంటెత్తు పోకడలతో సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ యూనివర్సిటీ వీసీకి లేని విధంగా వేతనం, అలవెన్స్‌లు కలుపుకొని రూ.3.30 లక్షలు తీసుకుంటున్నారన్నారు. అకాడమిక్ నిర్లక్ష్యం చేస్తూ సివిల్ పనులతో నిధుల దుర్వినియోగం చేశారన్నారు. అదనపు బ్లాక్ కోసం ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం చేపట్టవద్దని స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో ఫిల్ వేసినా రూ.4 కోట్లతో నిర్మాణం చేపట్టారని కాగ్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే మరో భవనంలో నడుస్తున్న సప్తరుషి హోటల్ లీజును రద్దు చేయడంతో ఏటా వచ్చే రాయల్టీ రూ.1.88 కోట్లు రావడం లేదని, దీంతో రూ.7 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. మాక్ రూమ్ నిర్మాణం కోసం ఏకంగా రూ.40 లక్షలు ఖర్చు చేశారని, క్లాస్ రూమ్‌లను యాక్సెస్ అకాడమిక్ కన్సల్టెంట్‌కు అద్దెకు ఇవ్వడంతో రూ.12.74 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. రూ.40 లక్షలతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని ఆరోపించారు. ఆయన హయాంలో పలు కేసులు దాఖలు కాగా, న్యాయవాదుల ఫీజు పేరిట రూ.2 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. నిథమ్ కార్పస్ ఫండ్ ఖాళీ అయ్యిందని, విద్యార్థుల డిపాజిట్స్ నుంచి రూ.1.5 కోట్లు జీతాల కోసం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిథమ్ ఖజానాలో కేవలం రూ.5 లక్షల నిధులు మాత్రమే ఉన్నాయని, జీతాల కోసం ప్రతి నెల రూ.27 లక్షలు అవసరమవుతాయన్నారు. అదనంగా తీసుకున్న జీతం రూ.94 లక్షలు ఆయన నుంచి రికవరీ చేయాలని, కేసు ఓడిపోతే పూర్తి జీతం రికవరీ చేయాలని కాగ్ స్పష్టం చేసిందన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ అకాడమిక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ జరగడం లేదని, ఫ్యాకల్టీ, టూరిజం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకపోవడంతో ప్లేస్ మెంట్‌లో ఇబ్బందులు ఉన్నాయన్నారు. 920 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య 250కి పడిపోయిందన్నారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీని తప్పించడంతో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం లేదన్నారు. కాగ్ నివేదికపై ఇప్పటికే టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టూరిజం సెక్రెటరీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిథమ్ డైరెక్టర్‌గా చిన్నం రెడ్డిని తొలగించి మరో వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రిజిస్ట్రార్ శ్రీధర్, ఫైనాన్స్ ఆఫీసర్ శివయ్య, లైబ్రేరియన్ యాదగిరి, ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్ హన్మంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పరువు నష్టం దావా వేస్తా:

ఉద్యోగులు చెబుతున్నట్లుగా నిధుల దుర్వినియోగం, అవినీతి జరగలేదని, తనపై ఆరోపణలు నిరాధారమని నిథమ్ డైరెక్టర్ డాక్టర్ చిన్నం రెడ్డి అన్నారు. నిధులు దుర్వినియోగం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. తనపై ఆరోపణలు చేసిన వ్యక్తులపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నారు.

– డాక్టర్ శేరి చిన్నం రెడ్డి

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft రేట్లతో (1599-1899) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. 9676804219. [H-788031]

FLAT FOR SALE

■ 2 BHK 1000Sft East Face 3rd Floor UDS 50 Yds Near MRO Office, Saroornagar, Bank Loan Available. Ph: 9885202404 [H-787763]

■ Kapra Next to D-Mart, Last Few 2 & 3 BHK Flats for Resale! Gated Community, Club House, Swimming pool. No GST. Call: 7702226063 [H-788047]

HOUSE FOR SALE

■ Begumpet - Shyamlal Building Nr. HPS, New individual Semi Comm. House sale, 200 Sq.Y G+4 Flrs, After Completion expected Rent 3 L PM. Ph: 9032015898, 9885157165 [H-1030]

PLOT FOR SALE

■ 605 గ॥ల ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు, శ్రీగంధం, మలబార్ మొక్కలతో 12 సం॥లలో కోట్పైగా ఆదాయం. Nimz ల్యాండ్ మార్క్ నారాయణఖేడ్, సంగారెడ్డి. 9849768476 [H-787704]

■ యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 KM దూరంలో, రోడ్డు ఫేసింగ్, DTCP లే అవుట్‌లో గ్రీన్ సిటీ, చ॥గ॥ కేవలం: 6,999/- వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666 [HA-100]

■ VJA మంగళగిరి NRI మెడికల్ కాలేజీ, బందరురోడ్, బెంజిసర్కిల్‌కి 4 కి.మీ., గన్నవరం, కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥ గ॥ 1900/- నుండి 18,000/- సంప్ర. 73373 11924 [B-185]

■ జనగాంకి దగ్గరలో Farm Land చ॥గ॥ 2100/- DTCP చ॥గ॥ 3600/- లాంచింగ్ ఆఫర్‌తో గలవు. భూమి విలువ తెలిసిన వారు త్వరపడి తక్కువ ధరకే Plot కొని ఆనందించగలరు. Ph: 7416591078 [H-801455]

■ Nest Infra Developers బీబీ నగర్‌లో Hmda లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకానికి కలవు. 18 Lakhsలో 170 Sq yds. ఫోన్: 7672099306. [H-788177]

■ HMDA & RERA కొంగరకలాన్ - ఫాక్స్‌కాన్, కలెక్టరేట్ TCS, ఆదిభట్ల ORR, దగ్గర కమర్షియల్, విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు & ఏజెంట్స్ కావలెను. ఫోన్: 8008299988. [HA-1033]

■ 100 AC మెగా ఫామ్ ల్యాండ్ ప్లాట్లు, కేవలం 3,35,000/- వేలకే 121 గజాలు, యాదాద్రి టెంపుల్ రాజాపేట రోడ్డు నెమల. ఫోన్: 7842408719. [HA-6021]

■ కొంపల్లి గుండ్లపోచంపల్లి 18 ఎకరాల లేఅవుట్ HMDALP No: 005084/20/HMDA/1073/23 మరియు Rera no: P02200006896 కలిగిన విల్లా ప్లాట్లు, 160, 200, 262 చ॥గ॥ ధర 35,000/- బ్యాంక్ లోన్. 60, 30, 40 BT రోడ్స్ ఫోన్: 8008881747 [HA-3530]

GOLDEN BHOOMI INFRA PROJECTS
మీ లాభాలకు మా హామీ
అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే - యాదాద్రికి అతి దగ్గరలో
DTCP APPROVED & FULL Development తో గజం కే 7499/-
మరియు ఆలేరులో మా 80 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లో
కేవలం: 4 లక్షలకే 121 Sq.Yds ఫార్మ్ ప్లాట్లు కలవు
Note: Limited Offer Only
Ph: 9885855995, 9985855995

■ Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds per Sq.yard 60000 40 Feet Road. Ph: 9347768712, 8008007786 [HA-96010]

■ Behind Sainikpuri Petrol Pump 205 yds, E/F, Plot For Sale, Near (Sadhana Vihar) @ 45,000/- Per Yd. Neg. LRS Paid. 9849091343, 9392068143 [H-793568]

■ Kowkoor HUDA Approved East Facing, 216 yds, West Facing, 239 yds, 267 yds, West Facing Plots for Sale at (Sheetal Enclave) Gated Community, Clear Title, Contact : 9441746233, 9861970269 [H-793569]

Services

FOR SALE

■ తూముకుంటలో రోజుకి 22,000 నుండి 25,000 కౌంటర్ ఉన్న కర్రీ పాయింట్ అమ్మకమునకు ఉన్నది. 8367626626 [H-793573]

■ ECIL నాగారం మెయిన్ రోడ్ శ్రీ బేకరి ప్రక్కన మంచి రన్నింగ్‌లో ఉన్న టీ పాయింట్ అన్ని సామాన్లతో అమ్మకానికి కలదు. సంప్ర: 8074231266. [H-793641]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-788231]

BUSINESS OFFER

■ గో ఆధారిత పూజా ప్రొడక్ట్స్ (అగర్ బత్తి, సాంబ్రాణి కప్స్, దూప్ స్టిక్స్ etc) గల కంపెనీకి పార్ట్‌నర్స్, అనుభవంగల సేల్స్ మెన్స్ కావలెను. ఫోన్: 9398474792 [H-793400]

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TVs, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ ఫైనాన్స్ సలహాలకై సంప్ర: 9100729447 [HA-3546]

SILVER OAK
చెర్లపల్లి, హైదరాబాద్
గేటెడ్ కమ్యూనిటీలో నివసించుటకు సిద్ధంగా ఉన్న సరసమైన 3BHK ఫ్లాట్లు. తప్పక చూడండి. చివరి 2 ఫ్లాట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. జీఎస్టీ లేదు
MODI PROPERTIES
www.modiproperties.com
సంప్రదించండి: 9490439711

■ శుభవార్త మీ పెట్టుబడికి 5yrs కు డబుల్ ఇస్తాము సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును, రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. ఫోన్: 7842227399. [H-787703]

CHITS & DEPOSITS

■ కవీంద్ర, వామన చిట్ ఫండ్‌లో 1 లక్ష నుండి 25 లక్షల Vacant & ఫ్రెష్ చిట్స్ కలవు. ఫైనాన్స్ సౌకర్యం కలదు. Ph: 9492027245, 7660990612 [H-801457]

HEALTH CARE

YOGA

■ మూల ప్రాణశక్తి యొక్క కదలిక అనుభూతిని పొందండి, యోగా మెంటర్, కుండలిని అష్టాంగయోగా రీసెర్చ్ మరియు కన్సల్టెంట్, ఆన్‌లైన్ యోగా క్లాసెస్ Ph: 8019399584 [H-801551]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Naveen Gujjula S/o, Gopal Gujjula R/o 1-21/se/15, Smile Enclave Colony, Maktha Maha boobpet, Miyapur, Hyderabad, Rangareddy 500049 have Changed my Name to Naveen Reddy Gujjula for all purposes. [HA-9721]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్లకు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-788103]

TOURS & TRAVELS

■ సాయి టూర్స్: JAN-4 కర్ణాటక టూర్, JAN-29 ఉజ్జయిని, ఓంకారేశ్వర్, సోమనాథ్, ద్వారక FEB-8 కాశీ 9 నిద్రలు FEB-22 కేరళటూర్ మార్చ్-2 రామేశ్వరం, MAR-12 రాజస్థాన్. 9848664831. [H-1241961]

Wanted

■ ప్రముఖ మొబైల్ షాప్‌లో పని చేయడానికి అనుభవం గల Sales బాయ్ కావలెను. Madhapur. Ph: 9885017979 [HA-31485]

EXCITING OPPORTUNITY!
WE ARE HIRING!
BIKERS/DELIVERY BOYS IN HYDERABAD
SALARY: UP TO 35,000/- to 45,000/-
040-41892556

■ రామకృష్ణ గ్రూప్ (AP & న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని బేబీకేర్ M/F వర్కర్లు కావలెను భోజనం+జీతం 15-21 వేలు ఏజెంట్లకు 5వేలు కమీషన్. Ph: 9989371122, 9281452763 [H-787762]

■ Nest Infra Developers కొరకు మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను, జీతం: 15,000/- మరియు కమీషన్, హబ్సిగూడ సంప్ర: 9505058151. [H-788176]

■ RTC లో పనిచేయుటకు ITI డీజిల్ & మోటార్ మెకానిక్ & ఎలక్ట్రీషియన్స్ కావలెను. Ph: 9246663777 / 9030001313 / 9290003999 [H-788115]

■ ప్రముఖ "కాఫీ" షాప్‌లో అనుభవం కలిగిన "టీ" మాస్టర్ కావలెను గచ్చిబౌలి సర్వీస్ రోడ్ నార్సింగి హైదరాబాద్. ఫోన్: 9652957189. [H-788260]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Part/Full టైమ్ Sr. Marketing Associates కావలెను. రిటైర్డ్ ఎంప్లాయిస్ & Women for Tele Marketing. కమీషన్ Based only. Off: L.B.Nagar. Ph: 9010666696 [H-801496]

■ BDL ఇబ్రహీంపట్నం నందు DGR 'C' City వేతనముతో పనిచేయుటకు 20 మంది Ex-Servicemen, సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. సంప్ర: 9246812246. [HA-14941]

■ అన్నపూర్ణ హోంకేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788057]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18k. సంప్ర: 9160900024 / 9640400073. [H-793669]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ యొక్క వరంగల్ హైవే జనగాం దగ్గర గల DTCP అప్రూవల్ ప్లాట్లు అమ్ముటకు 50 Nos టీం గల మార్కెటింగ్ ఏజెన్సీ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. Ph: 7032584555, 9515802999 [HA-3531]

■ Urgent Wanted Female Experienced & Freshers Accountant Required in Data Entry, Excel, GST Billing & Filling. Ram Dev Industries. Fathenagar. Contact : 9553226665 [HA-99]

■ Join The Team At Saboo Suzuki We Are Hiring Tele Callers And Technicians. Contact: 9641033333, RP Road. [H-788175]

■ Wanted Principals Qualification Any Degree/ B.Tech/ P.G, Age: 35 to 45, Must be Married, 5 years Experience in Education or Any other Sector, Salary upto: 40000/- Place of work Dilsukhnagar. Contact: 92487 33346 [G-4933]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజిగిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

పురోగతిలో అమృత్‌భారత్ స్టేషన్లు

సాక్షి, సిటీబ్యూరో : అమృత్‌భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఎంపిక చేసిన రైల్వేస్టేషన్ల పునరభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని హైదరాబాద్ డీఆర్ఎం లోకేష్ విష్ణోయ్ తెలిపారు. 69 వ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సికింద్రాబాద్ లోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో జరిగింది. వర్చువల్ గా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి లోకేష్ విష్ణోయ్ అధ్యక్షత వహించారు. 19 మంది నామినేటెడ్ సభ్యులకుగాను 13 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన, డివిజన్ సాధించిన విజయాలను వివరించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) కింద ఎంపిక చేసిన స్టేషన్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. అనంతరం సభ్యులు పలు రైళ్లకు అదనపు స్టాప్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే స్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్లను అమర్చాలని సూచించారు. రైళ్ల సమయపాలనపైన దృష్టి సారించాలని, రైల్వే స్టేషన్లను, రైళ్లను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. సమావేశంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.కోటేశ్వర రావు, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎంఏ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీఏఏ కేలండర్ ఆవిష్కరణ

సాక్షి, హైదరాబాద్: హైకోర్టు న్యాయవాదుల సంఘం కేలండర్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్యామ్ కోషి, జస్టిస్ వినోద్ కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం హెచ్‌సీఏఏ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో న్యాయమూర్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీఏఏ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కల్యాణ్‌రావు, కార్యదర్శులు ప్రదీప్, దేవేందర్, సీనియర్ కార్యవర్గ సభ్యుడు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, బైరెడ్డి శ్రీనివాస్, పూర్ణ శ్రీ, శారద కటకం, శ్రీనివాస్, సునీత, హరేందర్ సింగ్, భరత్ కుమార్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి 20ఏళ్ల జైలు




తజేబుల్ ఖాన్

రంగారెడ్డి కోర్టులు: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.25వేలు జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా పోక్సో స్పెషల్ కోర్టు న్యాయమూర్తి యం.కె.పద్మావతి శుక్రవారం తీర్పు చెప్పారు. ఏపీపీ సునీత కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి... ఓ చికెన్ సెంటర్ వ్యాపారి భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి మీర్‌పేట్ ఠాణా పరిధిలో నివాసంఉంటున్నాడు. అతను బీహార్‌కు చెందిన తజేబుల్ ఖాన్(22)ను చికెన్ సెంటర్‌లో పనికి కుదుర్చుకుని తన ఇంట్లోనే ఆశ్రయం ఇచ్చాడు. దీనిని అసరాగా తీసుకున్న అతను సదరు వ్యాపారి కుమార్తె(06)పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిని గుర్తించిన బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శుక్రవారం నిందితుడికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష తోపాటు రూ. 25వేలు జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ.10లక్షల పరిహారం ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

సిగరెట్ తాగుతూ పీఎస్ ఎదుట రీల్స్ చేసినందుకు..

యువకుడికి 8 రోజుల జైలు శిక్ష



వంశీకృష్ణ

రాంగోపాల్‌పేట్: పోలీస్ స్టేషన్ ఎదుట సిగరెట్ తాగుతూ రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తికి న్యాయస్థానం 8 రోజుల జైలు శిక్ష విధించింది. రాంగోపాల్‌పేట్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్ కథనం ప్రకారం పాటిగడ్డ ఎన్‌బీటీనగర్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి వంశీకృష్ణ (25) ఈ నెల 17న రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎదుట సిగరెట్ తాగుతూ రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిని గమనించిన రాంగోపాల్‌పేట్ పోలీసులు అతనిపై ఈ పెట్టీ కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుచగా సికింద్రాబాద్ 16వ ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అతడికి 8 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

నిమ్స్‌కు ఐపీసీ సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్



లక్డీకాపూల్ : ఔషధ పరిశోధనల్లో నిమ్స్ క్లినికల్ ఫార్మాకాలజీ అండ్ థెరప్యూటిక్ విభాగం తన ప్రతిభను చాటుకుంటూ నిజామ్స్ వైద్య విజ్ఞాన సంస్థ ఉనికి చాటుతుందని డైరెక్టర్ ప్రొఫెసర్ నగర బీరప్ప అన్నారు. ఔషధ భద్రతను ప్రోత్సహించడానికి ఈ విభాగం చేసిన కృషికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్(ఐపీసీ) సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్‌ను జారీ చేయడం గర్వకారణమన్నారు. ఆరోగ్య సిబ్బందికి విద్యా కార్యక్రమాలతో పాటు ప్రజలకు, రోగులకు అనేక అంశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నిమ్స్ జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ కార్యక్రమానికి గణనీయంగా దోహదపడిందన్నారు. అందుకు కృషి చేసిన ఆ విభాగం అధిపతి డాక్టర్ ఉషారాణి, పరిశోధన విభాగం డిప్యూటీ కోఆర్డినేటర్ ఎం. పద్మజలను శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు.

పాత పద్ధతిలోనే ఎలక్షన్ కమిషన్ నియామకం జరగాలి

పంజగుట్ట: ఎలక్షన్ కమిషన్ నియామకం పాత పద్ధతిలోనే జరగాలని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ ఆఫ్ సెక్యులర్ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో 'నల్లచట్టాలను రద్దు చేయాలి .. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ .. ఎన్నికలు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకే ఎన్నికల కమిషన్ నియామక విధానాన్ని కేంద్రం మార్చిందన్నారు. ప్రధానమంత్రి ఒకరు, మరొకరు ప్రతిపక్ష నాయకుడు, మరొకరు చీఫ్ జస్టిస్ కాకుండా ప్రధాని నామినేటెడ్ చేసిన ఒక వ్యక్తి నియమించేలా మార్పులు చేశారన్నారు. ఇద్దరు బీజేపీ మనుషులు, ఒకరు ప్రతిపక్ష నేత ఉండగా బీజేపీకి మెజారిటీ ఉన్నందున తమకు అనుకూలంగా ఉండేవారిని ఎలక్షన్ కమిషనర్‌గా నియమించుకునే అవకాశం కల్పించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. అలాంటి వ్యక్తి న్యాయంగా ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానం మనకు కలుగుతుందన్నారు. మాఢభూషి శ్రీధర్, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, సోగరాబేగం, తెలంగాణ విఠల్ మాట్లాడుతూ .. బీజేపీకి ఎన్నికలు సమీపించగానే రాముడు గుర్తుకు వస్తాడని, ఇప్పుడు తిరిగి రామమందిరం ప్రారంభం పేరుతో ప్రచారం చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ 146 మంది సభ్యులను సస్పెండ్ చేసి వారికి అనుకూలంగా ఉన్న బిల్లులను పాస్ చేయించుకున్న చరిత్ర లేదన్నారు. బీజేపీని వ్యతిరేకించిన వారిని అర్బన్ నక్సల్స్‌గా ముద్రవేస్తున్నారని ఆరోపించారు.

మూసారం బాగ్ బ్రిడ్జి పనులు ప్రారంభం



మూసీనదిపై ఉన్న మూసారం బాగ్ బ్రిడ్జి నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వంతెన ఎత్తు తక్కువగా ఉండటంతో ఏటా వర్షాకాలంలో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు పూర్తయితే నగరవాసులకు మూసీ వరద సమస్య నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుంది. - సాక్షి, సిటీబ్యూరో

అలీప్ వికార్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ఖైరతాబాద్: భారత ప్రభుత్వం ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వేదికగా ఏర్పాటు చేసిన అలీప్ వికార్ట్ ఎగ్జిబిషన్ నగరవాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఎంఎస్ఎంఈ, మహిళా గ్రూపు సంఘాల ఆధ్వర్యంలో తయారు చేసిన వివిధ ఉత్పత్తులను 72 స్టాల్స్‌లో ప్రదర్శనకు ఉంచారు. డిసెంబర్ 31 వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుంది. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నవీన్‌కుమార్, నాబార్డ్ డీజీఎం శ్రీరాం, యూబీఐ జీఎం ఎస్.కృష్ణన్, అలీప్ చైర్‌పర్సన్ డాక్టర్ జ్యోతి, ఎగ్జిబిషన్ చైర్‌పర్సన్ బి.శైలజ తదితరులు పాల్గొన్నారు.



ఉత్పత్తులను పరిశీలిస్తున్న అధికారులు

ఎయిడెడ్ కాలేజీలకు పూర్వ వైభవం తేవాలి



సాక్షి, సిటీబ్యూరో: ఎయిడెడ్ కాలేజీలకు పూర్వ వైభవం తేవాలని తెలంగాణ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి డా. గంటా జలంధర్ రెడ్డి, అధ్యక్షులు డా. ఎస్ భిక్షం అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ... ఎయిడెడ్ కళాశాలలకు పూర్వ వైభవం తీసుకు రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ విషయమై సంఘంతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

కన్నతల్లి అంత్యక్రియలకు వెళ్లనివ్వకుండా నిర్బంధం

మహిళపై యువకుడి ఫిర్యాదు

అల్వాల్: ఇంటికి సహాయకుడిగా వచ్చిన వ్యక్తిని తన కన్నతల్లి అంత్యక్రియలకు హాజరుకాకుండా చేసి పైశాచికత్వం చూపిన మహిళపై నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. డిఫెన్స్ కాలనీకి చెందిన అనుపమ తండ్రికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో నగరంలోని ప్రైవేట్ సంస్థ ద్వారా దుర్గాప్రసాద్‌ను కేర్ టేకర్‌గా ఏర్పాటు చేసుకుంది. 20 రోజులుగా దుర్గాప్రసాద్ అనుపమ ఇంట్లో ఉంటూ వారి తండ్రికి సేవలు చేస్తున్నాడు. ఈ నెల 26న దుర్గాప్రసాద్ తల్లి మృతి చెందింది. దీంతో తాను తన తల్లి అంత్యక్రియలకు వెళ్లాలని అనుపమను కోరగా అందుకు ఆమె నిరాకరించింది. మీ స్థానంలో వేరే వారిని రప్పిస్తే గానీ నువ్వు వెళ్లడానికి వీల్లేదంటూ శాసించింది. పైగా అంత్యక్రియలను ఫోన్‌లో వీడియో కాల్ చూడవచ్చంటూ తన పైశాచికత్వాన్ని ప్రదర్శించింది. దీంతో ప్రసాద్ శుక్రవారం అనుపమ ఇంటి నుంచి తప్పించుకుని బయటికి వచ్చి నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరణించిన తన తల్లిని కడచూపు చూడటానికి సైతం అవకాశం లేకుండా తనను నిర్బంధించి మనోవేదనకు గురిచేసిందని అనుపమపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరాడు.

రెండో రోజూ అదే జోరు...

- 'ప్రజాపాలన'లో కొనసాగుతున్న రద్దీ
- దరఖాస్తులు ఇచ్చేందుకు బారులు తీరుతున్న ప్రజలు
- తెల్లకాగితంపై సమస్య రాసిచ్చినా తీసుకోవాల్సిందే..!


ఫిలింనగర్ భగత్‌సింగ్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద రద్దీ

బంజారాహిల్స్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం రెండోరోజు శుక్రవారం వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆశావహులు ఉదయం నుంచే కేంద్రాల వద్ద బారులు తీరారు. ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా చేపట్టిన వార్డు సభలకు ఉదయం నుంచే అధిక సంఖ్యలో జనం విచ్చేసి దరఖాస్తులతో తంటాలు పడ్డారు. వంద కుటుంబాలకు ఒకరుచొప్పున ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో అన్ని డివిజన్లలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. విమర్శలు తలెత్తకుండా ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ ధోత్రే పక్కా ప్రణాళికతో అన్ని కేంద్రాల వద్ద అందుబాటులో దరఖాస్తులను ఉంచారు. అలాగే తెల్లకాగితం మీద తమ సమస్య రాసిచ్చినా తీసుకోవాలని గట్టిగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో అన్ని కేంద్రాల వద్ద జనం బారులు తీరినా దరఖాస్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. సమీప నియోజకవర్గాల పరిధిలో దరఖాస్తు ఫారాలు కలర్‌లో ఉంటేనే తీసుకుంటున్నట్లు ఆరోపణలు రావడంతో అప్పటికప్పుడు అటు జోనల్ కమిషనర్, డీఎంసీ స్పందించి సర్కిల్–17, 18 పరిధిలో ఎవరు కాగితంపై సమస్య రాసిచ్చినా తీసుకోవాలని సూచించారు. చాలా మంది రేషన్ కార్డు కోసం తెల్లకాగితంపై అర్జీలు పెట్టుకున్నారు. దరఖాస్తుల్లో ఎక్కువగా తెల్ల రేషన్ కార్డు కోసమే దరఖాస్తులు వెల్లువెత్తాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్లలో మొత్తం 10 ప్రజాపాలన కేంద్రాలు ఏర్పాటు చేశారు.

నేడు ప్రజాపాలన జరగనున్న కేంద్రాలివే...

- బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని సీఎంటీసీ బిల్డింగ్‌లో కమాన్ ఎన్బీటీ నగర్ బస్తీవాసులకు..
- బంజారాహిల్స్ రోడ్ నెం. 13లోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో వేమిరెడ్డి ఎన్‌క్లేవ్ కాలనీవాసులకు...
- బంజారాహిల్స్ రోడ్ నెం. 12 ఎన్బీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎన్బీ నగర్ బస్తీవాసులకు.
- ప్రేమ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో భోలానగర్ బస్తీవాసులకు...
- బంజారాహిల్స్ రోడ్ నెం. 7 మీసేవా బిల్డింగ్‌లో సంజయ్ నగర్ బస్తీవాసులకు...
- బంజారాహిల్స్ రోడ్ నెం. 10 ఇబ్రహీంనగర్ కమ్యూనిటీ హాల్‌లో నూర్‌నగర్ బస్తీవాసులకు.
- పంజగుట్ట ప్రతాప్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో దేవరకొండ బస్తీ వాసులకు...
- గౌరీ శంకర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సింగాడికుంట బస్తీవాసులకు...
- జూబ్లీహిల్స్ క్లబ్ ఎదురుగా ఉన్న వార్డు కార్యాలయంలో ప్రశాసన్‌నగర్ కాలనీవాసులకు.
- భగత్‌సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో జ్ఞానిజైల్‌సింగ్‌నగర్ బస్తీవాసులకు...
- జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఇందిరానగర్ బస్తీవాసులకు...
- గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌లో దుర్గా భవానీనగర్ బస్తీవాసులకు.

సందేహాలతో కుస్తీ పడ్డ జనం...

- ఫారంలో నాలుగు పేజీలు ఉండగా ఎక్కడా లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతా నెంబర్‌ను ప్రస్తావించలేదు. దీంతో చాలా మంది నగదు సహాయం ఎక్కడ జమ చేస్తారు. వాటి వివరాలు ఎక్కడ తీసుకుంటారు అనే అయోమయానికి గురయ్యారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తే అధికారుల నుంచి జవాబు కరువైంది.
- గృహ జ్యోతి పథకంలో యజమాని పేరు విషయంలోనూ చాలా మంది అయోమయానికి గురయ్యారు.
- గ్యాస్ కనెక్షన్ల విషయానికి వస్తే ఒకటికంటే ఎక్కువ ఉన్నాయి, ఒక వేళ అన్ని కనెక్షన్ల నెంబర్లు వివరాలు ఇస్తే ఒకదానికి రాయితీ వచ్చి మిగిలిన వాటికి రాదేమోనన్న ఆందోళన మహిళల్లో కనిపించింది.
- ఒక ఇంట్లో రెండుకంటే ఎక్కువ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. కొన్ని ఇళ్లల్లో అద్దెకుంటున్నవారూ ఉన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగానికి రాయితీ ఇందులో ఏ కనెక్షన్‌కు వర్తిస్తుంది అంటూ విధుల్లో ఉన్న ఉద్యోగులను అడగగా తమకేమీ తెలియదని కేవలం దరఖాస్తులు మాత్రమే తీసుకుంటున్నామంటూ చెప్పుకొచ్చారు. అయితే జనం చాలా సమస్యలతో సతమతమవుతూ ఆ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కేంద్రాల వద్ద ప్రయత్నించినా ఏ ఒక్కరూ సరైన సమాధానం ఇవ్వలేకపోవడంతో ఏదో ఒకటి ఇచ్చిపోదామనే ధోరణిలోనే చాలా మంది కనిపించారు.

మొత్తం 14015 దరఖాస్తులు

జీహెచ్‌ఎంసీ జూబ్లీహిల్స్ సర్కిల్–18 పరిధిలో శుక్రవారం వివిధ పథకాల లబ్ధి కోసం 8628 దరఖాస్తులు వచ్చాయి. గురు, శుక్రవారాల్లో కలిపి మొత్తం 14015 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.


వెంకటేశ్వరకాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో...


జూబ్లీహిల్స్ గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌లో...

పింఛన్ కోసం వచ్చా



ఇప్పటి వరకు దివ్యాంగుల పెన్షన్ కోసం నాలుగుసార్లు గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్నాను. మా బస్తీకి ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో అభ్యర్థులు వచ్చినప్పుడు వారి కాళ్లు పట్టుకొని వేడుకున్నా. అయితే ఇప్పటి వరకు పింఛన్ మాత్రం మంజూరు కాలేదు. పింఛన్‌కు నేను పూర్తి అర్హుడిని అయినాసరే అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రజాపాలన అంటూ ఈ సభలు ఏర్పాటు చేయడంతో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చాను. ఈ సారైనా మంజూరు అవుతుందనే ఆశతో ఉన్నాను.

– బాలపీరు, దివ్యాంగుడు, అంబేద్కర్‌నగర్

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


దరఖాస్తులను అందిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

శ్రీనగర్‌కాలనీ: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని కేంద్రాలను పర్యటించి అక్కడి ప్రజల దరఖాస్తుల్లోని సమస్యలను తెలుసుకొని పూర్తియిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా, అర్హులైన అందరికీ దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నేతలు డి.సంజీవ, షరీఫ్ ఖురేషి, గంట మల్లేష్ పాల్గొన్నారు.

పీజేఆర్ క్రికెట్ టోర్నీ విజేత ఎంఎస్ మక్తా జట్టు


క్రికెట్ టోర్నీ విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న విజయారెడ్డి

ఖైరతాబాద్: దివంగత నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ డివిజన్‌లోని ఎంఎస్‌మక్తాలో పీజేఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేత, రన్నరప్ టీంలకు ట్రోఫీని పీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ విజయారెడ్డి అందజేశారు. టోర్నీలో మొత్తం 50 టీంలు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో ఎంఎస్ మక్తాకు చెందిన టీం విజేతగా నిల్చింది. రన్నపర్‌గా సయ్యద్ బ్రదర్స్ టీం నిల్చింది. విజేత టీంకు రూ. 25 వేలను విజయారెడ్డి అందజేశారు.

ఘనంగా అభ్యాస పాఠశాల వార్షికోత్సవం



లక్డీకాపూల్: అభ్యాస పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. డాక్టర్ విభా ఆస్థాన, గులాం అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వాహణాధికారులు ఈషా మెహతా, దివ్యారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యులు లక్ష్మి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని ముగ్ధ సిల్క్‌షోరూం వద్ద ఈ నెల 26వ తేదీన ఉదయం గుర్తు తెలియని మృతదేహం(50) ఫుట్‌పాత్‌పై ఉండగా స్థానికులు గుర్తించి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ మృతదేహానికి సంబంధించి స్థానికంగా ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. కొంత కాలంగా ఈ ప్రాంతంలో యాచిస్తూ బతుకు వెళ్లదీస్తున్నాడని స్థానికులు తెలిపారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్: 87126 60454లో సంప్రదించాలని ఎస్‌ఐ రాంబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు గాయాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45లోని హార్ట్‌కప్ వద్ద ఓ మహిళ అదుపుతప్పిన వేగంతో టీఎస్ 09 ఈక్యూ 3030 నెంబర్ కారులో దూసుకొస్తూ అక్కడ విధి నిర్వహణలో ఉన్న పి.వెంకటేశ్వర్లు అనే హోంగార్డును ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటేశ్వర్లుకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. కారు నడుపుతున్న మహిళపై చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితుడు ఫిర్యాదు చేయగా జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జనవరి 11 నుంచి హైలైఫ్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్



బంజారాహిల్స్: పర్వదినాలు, వివాహాది శుభకార్యాల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దుకున్న డిజైనర్ దుస్తులు, ఆభరణాలను జనవరి 11 నుంచి 13వ వరకు హెచ్‌ఐసీసీ నోవాటెల్‌లో హైలైఫ్ ఫ్యాషన్ లగ్జరీ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనకు సంబంధించి శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం 10లో డిజైనర్ దుస్తులు, ఆభరణాల సన్నాహక ప్రదర్శన జరిగింది. సినీ తారలు శుభశ్రీ రాయగురు, ప్రీతి సుందర్‌తో పాటు పలువురు మోడల్స్ కనువిందు చేసే దుస్తులు ధరించి సందడి చేశారు. దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన డిజైనర్లు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు. బ్రైడల్ వేర్ ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందన్నారు.

బస్తీల్లో స్పందన భేష్..

వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య

కాలనీవాసుల్లో చైతన్యం రావాలి


జవహర్‌నగర్ బస్తీలో హాజరైన మహిళలు


కళ్యాణ్‌నగర్ కేంద్రంలో ఇలా...

వెంగళరావునగర్: ప్రజాపాలన కార్యక్రమానికి బస్తీల్లోని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరికీ దరఖాస్తులు అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ సూచించారు. డివిజన్ పరిధిలోని నాలుగు కౌంటర్లలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సీ హాస్టల్‌లో మహిళలు తమకు దరఖాస్తులు అందలేదని ఆమెకు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ ప్రజలకు తగినన్ని దరఖాస్తులు సిద్ధం చేయాలని సూచించారు. అంతేగాకుండా అప్పటికప్పుడు దరఖాస్తులను తెప్పించి వారికి అందజేశారు. అనంతరం కళ్యాణ్‌నగర్‌కాలనీ సెంటర్‌కు వెళ్లిన కార్పొరేటర్‌కు అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండటాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అరగంట తర్వాత అడపా దడపా ఒకరిద్దరు మాత్రమే దరఖాస్తు కోసం రావడం పట్ల విస్మయం చెందారు. వారితో కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీల్లో వాచ్‌మెన్‌లుగా విధులు నిర్వహించే కుటుంబీకులు, సాధారణ ప్రజలు సైతం ప్రజాపాలనపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అందరికీ సరిపడ దరఖాస్తులు సిద్ధంగా ఉన్నాయని, ఉచితంగానే ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు విజయ్‌కుమార్, పవన్ ముదిరాజ్, కిట్టు, పూజారి బాలు, జహంగీర్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థలో బలహీనవర్గాలకు స్థానం కల్పించాలి

పంజగుట్ట: న్యాయ వ్యవస్థలో బడుగు, బలహీన వర్గాలకు కూడా స్థానం కల్పించాలని ఫోరం ఆఫ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ అడ్వకేట్స్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్, రిటైర్డ్ జడ్జి, తెలంగాణ జడ్జిల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నిమ్మ నారాయణ కోరారు. న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడాల్సిన న్యాయవ్యవస్థలో అధికశాతం ఉన్న వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, న్యాయవాది భీమరావు మాట్లాడుతూ... న్యాయవ్యవస్థ ఏర్పడ్డప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్నత న్యాయస్థానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 నుంచి 10 శాతం మాత్రమే స్థానం కల్పిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఫోరం కోఆర్డినేటర్లు బైరి రాకేష్ కుమార్, దున్న అంబేద్కర్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, మేకల కమలాకర్, అన్నపూర్ణ, సుమిత్ర, సల్మా పాల్గొన్నారు.

అప్‌డేట్ ప్లీజ్...!



జూబ్లీహిల్స్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈ-కేవైసీ కోసం బారులు తీరిన వినియోగదారులు

బంజారాహిల్స్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ కూడా ఉండటంతో జనం ఈ-కేవైసీ కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు. అయితే ఇంత వరకు తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని డీలర్లు మొత్తుకుంటున్నా వినియోగదారులు మాత్రం వినిపించుకోవడం లేదు. ఈ-కేవైసీ చేయించుకోకపోతే తమకు రూ. 500 గ్యాస్ సిలిండర్ రాదేమోనన్న ఆందోళన మహిళల్లో వ్యక్తం అవుతున్నది. దీంతో గత రెండు వారాల నుంచి ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లోని అన్ని గ్యాస్ ఏజెన్సీల వద్ద మహిళలు ఉదయం 7 గంటల నుంచే గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కడుతున్నారు. కేవలం ఉజ్వల స్కీంకు మాత్రమే ఈ-కేవైసీ అవసరమని మిగతా వారందరికీ ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదలైన తర్వాత తీసుకుంటామని డీలర్లు పేర్కొంటున్నారు. ప్రజలు మాత్రం ఇదేమీ వినిపించుకోవడం లేదు. పనులు మానుకొని గంటల తరబడి గ్యాస్ ఏజెన్సీల వద్ద వేచి చూస్తున్నారు.


బంజారాహిల్స్ రోడ్ నెం. 7లోని మీ-సేవా కేంద్రం వద్ద బారులు తీరిన జనం

గ్యాస్ డీలర్లు మాత్రం వినియోగదారులతో వాదనలు చేయలేక వచ్చిన వారందరికీ ఈ-కేవైసీని నమోదు చేసుకుంటున్నారు. ఒక్కో వినియోగదారుడికి పది నిమిషాల సమయం పడుతుండటంతో గ్యాస్ ఏజెన్సీల పరిసర ప్రాంతాలన్నీ రోడ్లకు రెండువైపులా పార్కింగ్‌లు, జనంతో కిటకిటలాడుతున్నాయి. ఏజెన్సీల వద్ద ట్రాఫిక్ పోలీసులను నియంత్రించడానికి ఏర్పాటు చేయాల్సిందిగా పలువురు గ్యాస్ డీలర్లు మొరపెట్టుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

పని చేస్తున్న ఇంటికే కన్నం: కేసు నమోదు

బంజారాహిల్స్: పని చేస్తున్న ఇంటికే కన్నం వేసిన మహిళ కోసం బంజారాహిల్స్ పోలీసులు గాలింపు చేపట్టారు. వివరాలివీ... బంజారాహిల్స్ రోడ్ నెం. 8లోని వైట్‌హౌస్ సెలెస్టియా అపార్ట్‌మెంట్స్‌లో నివసించే కొడాలి ధనలక్ష్మి అక్టోబర్ 16వ తేదీన మంగోలియా దేశం విజిట్‌చేసేందుకు బ్యాగులో మూడు వజ్రాలు పొదిగిన గాజులు, ఒక బంగారు గాజు, మరో వాచీని సర్దుకుంది. ఆ బ్యాగు తీసుకొని మంగోలియా యాత్రకు వెళ్లింది. అక్కడికి చేరిన తర్వాత బ్యాగు తెరిచి చూడగా అందులో ఉండాల్సిన రూ. 10 లక్షల వజ్రాభరణాలు, వాచ్ కనిపించలేదు. ఈ నెల 24వ తేదీన ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత ఇంట్లో చూడగా ఎక్కడా కనిపించలేదు. బ్యాంకు లాకర్లో కూడా దొరకలేదు. అయితే ఇంట్లో పని చేసే శ్రీలత అనే పనిమనిషి తాను మంగోలియా వెళ్లే సమయంలో బ్యాగును సర్దిందని ఆ సమయంలో వాటిని తస్కరించి ఉంటుందని అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ రైతుబజార్‌లో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 21, నల్లవంకాయ 45, పొడుగువంకాయ 35, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 40, క్యాప్సికం 70, పచ్చికాకరకాయ 60, పందిరిబీర 45, క్యాబేజీ 16, క్యారెట్ 35, దొండకాయ 50, గుండు బీన్స్ 45, గింజచిక్కుడు 65, గోకరకాయ 50, కీర 15, దోసకాయ 35, బీట్‌రూట్ 25.

విద్యతోపాటు ఇతర రంగాల్లోనూ రాణించాలి

వెంగళరావునగర్: యువత మల్టీ టాలెంటెడ్‌గా ఉండాలని, అప్పుడే జీవితంలో లక్ష్యాలను సులువుగా సాధించగలమని కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి వి.నవీన్‌యాదవ్ సూచించారు. యూసుఫ్‌గూడ చెక్ పోస్ట్ వద్ద ఉన్న మాస్టర్స్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సవేరా ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నవీన్‌యాదవ్ మాట్లాడుతూ... నచ్చిన రంగాల్లో ఎప్పటికప్పుడు అవకాశాలను అందిపుచ్చుకొని రాణించాలన్నారు. కళాశాల చైర్మన్ రమేష్ మాట్లాడుతూ... విద్యార్థులు కొన్నేళ్లుగా జరిగిన పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు నవీన్‌యాదవ్ బహుమతులను ప్రదానం చేశారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ


పడిపూజలో పాల్గొన్న విజయారెడ్డి

పంజగుట్ట: చింతల్‌బస్తీ గణేశ దత్తసాయి మందిర్ వద్ద రమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా జరిగింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.









సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

(8వ పేజీ తరువాయి..)

SECOND SCHEDULE

Form-18
(See Rule 31)
ELECTION COMMISSION OF INDIA
Claim for inclusion of name in the electoral roll for a Graduates' Constituency

SPACE FOR PASTING ONE RECENT UNSIGNED PASSPORT SIZE COLOR PHOTOGRAPH (4.5 CM X 3.5 CM) SHOWING FRONTAL VIEW OF FULL FACE WITH WHITE BACKGROUND

To,
The Electoral Registration Officer,
_____________(Graduates) Constituency.

Sir,

I request that my name be registered in the electoral roll for the.....................(Graduates') Constituency.

1. The particulars are:-

Full Name ______________ Sex ______________

Father's/Mother's/Husband's Name (in full) ______________
Qualification ______________
Occupation ______________

House Address (Place of ordinary residence)

House/Building/Apartment No.	Street/ Mohalla
Town/Village	Post Office
Police Station/Tehsil/Taluqa/Mouza	
District	State

Age ☐ Years ☐ Months Date of Birth d d / m m / y y y y

Disability (if any):- *(Tick appropriate box) (optional Field)*
☐ Visual impairment ☐ Speech & hearing disability ☐ Locomotor disability ☐ Other

Whether registered as an elector for any assembly constituency______________
If yes, then mention the following—
(a) Number and Name of the Assembly constituency ______________
(b) Part/Polling Station No.(if known) ______________
(c) Date of Birth d d / m m / y y y y
(d) EPIC Number (if any) ______________

Aadhaar Details:- (Please tick the appropriate box)
(a) ☐ Aadhaar Number ______________ or
(b) ☐ I am not able to furnish my Aadhaar Number because I don't have Aadhaar Number

Contact Number :-
Mobile No. (optional) ______________
Landline ______________
Email Id (if any) ______________

2. *I am a graduate of the.............................University having passed the degree/diploma examination in the year...............

OR

*I am in possession of a diploma/certificate in.......................which is a qualification equivalent to that of a graduate University in India having passed the examination for the diploma/certificate in the year.....................................

3. In support of my claim as being a graduate/in possession of the above diploma/certificate. I submit herewith.......................

4. **My name has not been included in the electoral roll for this or any other graduates' constituency.

OR

**My name has been included in the electoral roll for the.................... graduates' constituency under the address given below and I request that it be deleted from that roll

____
____
____

5. I declare that I am a citizen of India and that all the particulars given above are true to the best of my knowledge and belief.

Place ______________
Date ______________

Signature of claimant

NOTE : Any person who makes a statement or declaration which is false and which he either knows or believes to be false or does not believe to be true is punishable under section 31 of the Representation of the People Act, 1950.

*Strike off the paragraph not applicable.
**Strike off the inappropriate alternative.

...............................(Perforation)...............................
Intimation of action taken

The application in Form 18 of Shri/Smt./Kumari.................................address.......................................has been—
(a) accepted and the name of Shri/Smt./Kumari.......................has been registered at Serial No..............in Part No.........
(b) rejected for the reason...

Date______________ Electoral Registration Officer,
(Address) ______________

...............................(Perforation)...............................
Receipt of application

Received the application in Form 18 from Shri/Smt./Kumari*.................................address* ....

Date______________ Electoral Registration Officer,
(Address) ______________

*To be filled in by the applicant

THIRD SCHEDULE
FORMAT

Certificate issued to a Graduate employee by the Gazetted head of office regarding his educational qualification

Certified on the basis of entries in Government records in my custody that Shri/Kumari/ Smt. ______________ (here give name in full) son/daughter/wife of ______________ who is employed in this office as______________ has passed (Here mention the particulars of the degree/diploma examination) from ______________ (Here mention the name of the University / Board) in the year ______________ .

Place : ______________ (Signature of Head of Office)

Date : ______________ (To be signed by a Gazetted Officer.)

SCHEDULE

Sl. No	Activities	Period/Date
1	Issue of public notice under rule 31(3) of the Registration of Electors Rules, 1960	30.12.2023 (Saturday)
2	First re-publication of notice in newspapers under rule 31(4) of the Registration of Electors Rules, 1960	15.01.2024 (Monday)
3	Second re-publication of notice in newspapers under rule 31(4) of the Registration of Electors Rules, 1960	25.01.2024 (Thursday)
4	Last date of receipt of applications in Form 18, as the case may be	06.02.2024 (Thursday)
5	Period for the preparation of manuscripts and printing of draft electoral rolls	21.02.2024 (Wednesday)
6	Draft Publication of Electoral Rolls	24.02.2024 (Saturday)
7	Period for filing claims and objections	24.02.2024 (Saturday) to 14.03.2024 (Thursday)
8	Date by which the claims and objections shall be disposed of and supplements be prepared and printed	29.03.2024 (Friday)
9	Final Publication of Electoral Rolls	04.04.2024 (Thursday)

నేరాలు పెరిగి.. ప్రమాదాలు తగ్గి

2023లో మొత్తం 2,13,121 కేసులు నమోదు ● పెరిగిన సైబర్ నేరాలు..తగ్గిన రోడ్డు ప్రమాదాలు


రూ.**7.99** కోట్ల విలువైన మత్తుపదార్థాల స్వాధీనం | ఈ ఏడాదిలో **789** హత్యకేసులు నమోదు | **1,362** మిస్సింగ్ కేసులు నమోదు | వెల్లడించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ వార్షిక నివేదిక 2023

రాష్ట్రవ్యాప్తంగా కేసుల నమోదులో 8.97 శాతం పెరిగినట్టు తెలంగాణ రాష్ట్ర పోలీస్ వార్షిక నివేదిక 2023 వెల్లడించింది. 2022లో మొత్తం 1,95,582 కేసులు నమోదు కాగా.. 2023లో 2,13,121 కేసులు నమోదైనట్టు నివేదికలో పేర్కొన్నారు. 2022లో 938 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదుకాగా 2023లో అది 18 శాతం పెరుగుదలతో 1,108కి చేరింది.మహిళలపై నేరాలకు సంబంధించి 2022లో 18,075 కేసులు నమోదు కాగా, 2023లో 5.19 శాతం పెరుగుదలతో 19,013 కేసులు నమోదయ్యాయి. వరకట్న వేధింపుల కేసులు 4.27శాతం పెరిగాయి. ప్రధాన నేరాల నమోదు, పలు రకాల నేరాల సరళి, తదితర అంశాలపై నివేదికలో పేర్కొన్న కీలక అంశాలు ఇలా ఉన్నాయి.

- సాక్షి, హైదరాబాద్

2023లో శిక్షల ఖరారులో 2 శాతం తగ్గుదల

- 2023లో మొత్తం అన్ని రకాల కేసులలో కన్విక్షన్ రేట్ 41 శాతం, 2022లో ఇది 43 శాతంగా ఉంది.
- 73 రేప్ కేసులలో 84 మంది నిందితులకు యావజ్జీవ ఖైదు.
- పోక్సో చట్టం కింద నమోదైన 87 కేసులలో 104 మంది నిందితులకు శిక్ష పడింది. వీరిలో 41 మందికి జీవిత ఖైదు, నలుగురికి 25 ఏళ్ల జైలు, 58 మందికి 20 ఏళ్ల జైలు, ఒకరికి 14 ఏళ్ల జైలు శిక్ష పడింది.
- మహబూబాబాద్ పట్టణంలో దీక్షిత్‌రెడ్డి అనే 9 ఏళ్ల బాలుడిని కిడ్నాప్‌చేసి అనంతరం హత్య చేసిన కేసులో నిందితుడు మందసాగర్‌కు మరణశిక్ష పడింది.



సైబర్ నేరాలపై ఇలా..:

- టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అందిన మొత్తం ఫిర్యాదులు - **85,030**
- నమోదు చేసిన మొత్తం ఎఫ్ఐఆర్‌లు - **12,317**
- సైబర్ నేరగాళ్లు కొట్టేసిన సొమ్ము రూ.**707,25,75,547**
- పోలీసులు స్తంభింపజేసిన మొత్తం రూ.**1,14,72,13,218**
- బాధితులకు తిరిగి ఇప్పించిన మొత్తం రూ.**7,29,32,546**
- అరెస్టుల సంఖ్య **149**

హత్యలు కారణాల వారీగా...:

మొత్తం హత్యలు:	789
కుటుంబ కలహాలతో:	176 (22.31 శాతం)
వివాహేతర సంబంధాలతో:	136 (17.24 శాతం)
భూ/ఆస్తి వివాదాల కారణంగా:	89 (11.28 శాతం)
ప్రేమ వ్యవహారాలతో:	18 (2.28 శాతం)
సుపారీ హత్యలు:	8 (1.01 శాతం)
పరువు హత్యలు:	2 (0.25 శాతం)

మిగిలినవి ఇతర కారణాల వల్ల జరిగినవి. ఇప్పటికీ హతులు, హంతకులు గుర్తించనివి ఉన్నాయి.

కిడ్నాప్‌లు కారణాల వారీగా ఇలా..

మొత్తం కిడ్నాప్‌లు	: 1,362
ప్రేమ, వివాహేతర సంబంధాలవి	: 646 (47.43 శాతం)
మైనర్ల మిస్సింగ్‌వి	: 329 (21.15 శాతం)
ఆర్థిక వివాదాల వల్ల	: 111 (8.14 శాతం)
అక్రమ నిర్బంధం	: 35 (2.56 శాతం)
ప్రతీకారేచ్ఛతో	: 26 (1.9 శాతం)
డబ్బు కోసం	: 09 (0.66 శాతం)


మిగిలినవి ఇతర కారణాల వల్ల జరిగినవి.

అత్యాచారం కేసులు కారణాల వారీగా..:

- మొత్తం కేసులు: 2,284
- పెళ్లి పేరుతో మోసం చేసినవి: 1,580 (69.18 శాతం)
- పరిచయస్తులు పాల్పడినవి: 307 (13.44 శాతం)
- కుటుంబీకులు, బంధువులు చేసినవి: 147 (6.44 శాతం)
- గుర్తుతెలియని వ్యక్తులు చేసినవి: 6 (0.26 శాతం)
- మిగిలిన కేసులు ఇతర సాంకేతిక అంశాలతో అత్యాచారం కేసుగా నమోదైనవి

మహిళలపై ప్రధాన నేరాలు నమోదు ఇలా ..:

అత్యాచారం కేసులు	2,284
వరకట్నం హత్యలు	33
వరకట్న వేధింపులతో మృతులు	132
వరకట్న వేధింపులు	9,458
హత్యలు	213



డ్రగ్స్ ముఠాలపై ఉక్కుపాదం

- ఎంతటివారున్నా వదిలేది లేదు..
- సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక ఫోకస్
- మహిళా భద్రతకు మరింత ప్రాధాన్యం
- సిఫార్సు లేఖలతో కాదు.. పనితీరు ఆధారంగానే పోలీసు అధికారులకు పోస్టింగ్‌లు
- ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు కొనసాగుతోంది
- తెలంగాణ రాష్ట్ర పోలీస్ వార్షిక నివేదిక 2023 విడుదలలో డీజీపీ రవిగుప్తా


వివరాలు వెల్లడిస్తున్న డీజీపీ రవిగుప్తా

సాక్షి, హైదరాబాద్: మత్తుపదార్థాల రవాణా, విక్రయ ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని డీజీపీ రవిగుప్తా పునరుద్ఘాటించారు. మత్తుపదార్థాలు అమ్మినా, కొన్నా, వాడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతటివారున్నా ఈ విషయంలో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మత్తుపదార్థాల కట్టడి, సైబర్ నేరాల అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా రానున్న ఏడాది ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. 2022తో పోలిస్తే 2023లో రాష్ట్రవ్యాప్తంగా కేసుల నమోదు 8.97 శాతం పెరిగినట్టు వెల్లడించారు. సైబర్ నేరాల నమోదు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని విశ్లేషించారు. శుక్రవారం డీజీపీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ స్టేట్ పోలీస్ వార్షిక నివేదిక 2023ను డీజీపీ రవిగుప్తా విడుదల చేశారు. కార్యక్రమంలో శాంతిభద్రతల అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ జైన్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ శిఖాగోయెల్, రోడ్డు భద్రత విభాగం అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఆపరేషన్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, ఐజీలు రమేశ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఏఆర్ శ్రీనివాస్ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రానున్న ఏడాదిలో పోలీస్‌శాఖ భవిష్యత్ కార్యాచరణ అంశాలను డీజీపీ వివరించారు.

డీజీపీ పేర్కొన్న కీలక అంశాలు:

- మత్తుపదార్థాల విషయంలో అత్యంత కఠిన వైఖరితో ఉంటాం. ఒక్క డ్రగ్స్ కేసు నమోదైనా పీడీయాక్ట్ పెట్టే అవకాశం ఉంటుంది.
- పబ్బులు, క్లబ్బులు, ఫాంహౌస్‌లు, బార్‌లలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా అత్యంత కఠినచర్యలు తప్పవు.
- తల్లిదండ్రులు, విద్యా సంస్థలు సైతం మత్తుపదార్థాల కట్టడిలో పోలీస్‌శాఖతో కలిసి రావాలి. విద్యా సంస్థల్లోనూ యాంటీ డ్రగ్స్‌వాడకంపై దృష్టి పెట్టాలి.
- దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాలపై ఇప్పటివరకు 90 వేల ఫిర్యాదులు అందాయి.
- సైబర్‌నేరాలపై 14,271 ఎఫ్ఐఆర్‌ల నమోదుతో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ నిలిచింది. ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదు చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చాం.
- రోడ్డు ప్రమాదాలు తగ్గిడంలో ఈ ఏడాది సఫలం అయ్యాం.
- ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టం ఎంతో మెరుగైంది. రాష్ట్రంలో ఇప్పుడు సరాసరి రెస్పాన్స్ టైం 7 నిమిషాలు.
- అతి త్వరలోనే 15,750 మంది వివిధ శాఖల్లోని కానిస్టేబుళ్ల ట్రైనింగ్ ప్రారంభిస్తాం.

మెరిట్ ఆధారంగానే పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు

సిఫార్స్ లెటర్లు ఉంటేనే పోలీస్ అధికారుల పోస్టింగ్‌లు దక్కుతున్నాయన్న ఆరోపణలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ సమర్థత, పనితీరు ఆధారంగా పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వాలని సీఎం నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయని డీజీపీ రవిగుప్తా వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సీఎం సెక్యూరిటీ కోసం గత ప్రభుత్వం కొనుగోలు చేసిన వాహనాలపై అడిగిన ప్రశ్నకు.. పలువురు ప్రజాప్రతినిధుల భద్రత అవసరాల కోసమే వాహనాల కొనుగోలు ఉంటుందని, ఆ వివరాలను బహిర్గతం చేయలేమన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్ దర్యాప్తు చేస్తోందని, ఇప్పటికే చాలామంది నిందితులు అరెస్టు చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు, మంత్రుల భద్రతపై సెక్యూరిటీ రివ్యూ కమిటీ నిర్ణయం మేరకు చర్యలు ఉంటాయన్నారు.

ఉపకార దరఖాస్తుకు సమీపిస్తున్న గడువు

- రేపటితో ముగియనున్న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు
- ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు 8.15 లక్షలు
- ఇంకా నమోదు చేసుకోవాల్సిన విద్యార్థులు 5.5 లక్షల విద్యార్థులు
- కాలేజీ యాజమాన్యాలు చొరవ చూపాలంటున్న అధికారులు

సాక్షి, హైదరాబాద్: పోస్టుమెట్రిక్ విద్యార్థుల ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియకు గడువు దగ్గరపడింది. మరో రెండు రోజుల్లో దరఖాస్తుల స్వీకరణ ముగియనుండగా.. ఇప్పటివరకు కేవలం 60 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి దరఖాస్తులను సమర్పించారు. నాలుగు నెలలపాటు అవకాశం ఇచ్చినా ఇంకా 40 శాతం నమోదు ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంతో సంక్షేమ శాఖల అధికారులు కాలేజీలకు నోటీసులు జారీ చేస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ఈ ఏడాది ఆగస్టు చివరివారంలో మొదలైంది. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియ ఏటా ఆలస్యమవుతుండగా.. ఈసారి కాస్త ముందస్తుగానే పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు మొదలు పెట్టారు. ఇందులో భాగంగా దరఖాస్తుల సమర్పణకు ఏకంగా డిసెంబర్ నెలాఖరు వరకు అంటే నాలుగు నెలల పాటు అవకాశం కల్పించారు. కానీ ఇన్ని రోజులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, దరఖాస్తుల స్వీకరణ చేపట్టినప్పటికీ 8.15 లక్షల మంది మాత్రమే నమోదు చేసుకోగా.. మరో 5.5 లక్షల మంది ఇంకా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది.

కాలేజీ యాజమాన్యాల ఉదాసీనతతో..

ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సిన బాధ్యత కాలేజీ యాజమాన్యాలదే. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీలకు సంక్షేమ శాఖాధికారులు పలు సూచనలు చేశారు. ప్రతి కాలేజీ తమ పరిధిలోని విద్యార్థుల ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా ఒకరిద్దరు సిబ్బందిని నియమించాలని స్పష్టం చేసింది. కానీ యాజమాన్యాలు అలాంటి చర్యలేవీ చేపట్టలేదు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు 12.65 లక్షల మంది విద్యార్థులుంటారని సంక్షేమ శాఖలు అంచనా వేశాయి. ఇందులో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు ఉపక్రమించగా... ఇప్పటివరకు 8.15 లక్షల మంది ఆన్‌లైన్లో దరఖాస్తులు సమర్పించారు. గడువు దగ్గర పడడం.. మరో రెండు వారాల్లో 5.5 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునే అంశంపై ఇప్పుడు సంక్షేమ శాఖల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటే తప్ప ఈ దరఖాస్తు ప్రక్రియ ముందుకు సాగదని అంటున్నారు. ఈ దిశగా కాలేజీలకు ప్రత్యేకంగా నోటీసులు పంపిస్తున్నారు. ఈ నెలాఖరు కల్లా రిజిస్ట్రేషన్, దరఖాస్తుల సమర్పణ పూర్తయితే వచ్చే నెల నుంచి పరిశీలన చేపట్టాలని సంక్షేమ శాఖల అధికారులు భావిస్తున్నారు.

సీఎంను కలిసిన డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్ రెడ్డి.. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈమేరకు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ, హైదరాబాద్) డైరెక్టర్ బి.ఎస్.మూర్తి కూడా సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు సీఎంవో కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

3, 10 తేదీల్లో 'ఆర్టీసీ విహారయాత్ర'

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ డిపోల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వనభోజనాల పేరుతో విహారయాత్ర నిర్వహించాలని ఆర్టీసీ నిర్ణయించింది. జనవరి 3, 10 తేదీల్లో దీన్ని నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించింది. రెండేళ్లలో టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు చేసిన కృషికి గుర్తింపుగా ఈ విహారయాత్రను నిర్వహించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి ఎందుకు తొలగించలేదు?

రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ హరీశ్‌కు హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలో 20 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని చెప్పి.. ఇప్పటికీ అమలు చేయకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. న్యాయస్థానం ఉత్తర్వులను ఎందుకు అమలు చేయలేదో నేరుగా వచ్చి వివరణ ఇవ్వాలని జిల్లా మాజీ కలెక్టర్ హరీశ్‌కు ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణను జనవరి 5కు వాయిదా వేసింది. జిల్లా పరిధిలోని 30 ఎకరాల భూమిపై ప్రభుత్వానికి హక్కులు లేవని హైకోర్టు గతంలో తీర్పునిచ్చింది. దీన్ని అమలు చేయకపోవడంతో ధిక్కరణ కింద కలెక్టర్‌తో పాటు మరో పలువురు అధికారులకు 4 వారాలు జైలు శిక్ష విధించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పును హరీశ్ ద్విసభ్య ధర్మాసనం ముందు సవాల్ చేశారు. భూమి విషయంతో కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో సీజే ధర్మాసనం జైలు శిక్షను రద్దు చేసింది. గత అక్టోబర్‌లో హామీ ఇచ్చినా ఇంకా అమలు చేయకపోవడంతో ప్రతాప్ జంగిల్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు మరికొందరు మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేశామని.. ఆ భూములు నిషేధిత జాబితాలో లేవని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది చెప్పారు. అయితే టెక్నికల్ ఇబ్బందుల కారణంగా నిషేధిత జాబితాలో కనిపిస్తున్నాయన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఉత్తర్వుల అమలుపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ విచారణను వాయిదాసింది.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
శనివారం ॥ 30-12-2023







* అలంకారం

వెల్‌కమ్ పార్టీ

2023 కి వీడ్కోలు, న్యూ ఇయర్‌కి వెల్‌కమ్ చెప్పడానికి బంధు మిత్రులు బృందంగా ఒక చోట చేరుతుంటారు. ఏడాది మొత్తం జ్ఞాపకంగా మిగిలిపోయే ఈ రోజును ఇంట్లో ఉల్లాసభరితంగా ఎలా మార్చుకోవచ్చో తెలుసుకుందాం. న్యూ ఇయర్ వేడుకల అలంకరణలో మెరిసే, ఆకర్షణీయమైన వెలుగులతో ఈ రోజును అలంకరించడానికి చకచకా సిద్ధం అయిపోవచ్చు.

బ్యానర్
ముందుగా 'హ్యాపీ న్యూ ఇయర్' అని చూపే ఒక సాధారణ బ్యానర్‌ను ఏర్పాటు చేసుకోవాలి. నలుపు, బంగారం, వెండి రంగులు ఉండే బ్యానర్‌తో ఉన్న ఈ అలంకారం అందరిలోనూ ఒక ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఈ బ్యానర్ ను మీ ఇంట్లో ఎక్కడైనా వేలాడదీయవచ్చు. దీనిని టేప్‌తో గోడలకు అతికించడం, ఆ తర్వాత తొలగించడం కూడా సులువే.

బెలూన్స్
నూతన సంవత్సర వేడుకల అలంకరణలో బెలూన్‌లు మరో ముఖ్యపాత్ర పోషిస్తాయి. పార్టీ మూడ్‌ను తీసుకురావడానికి ఇంట్లో బెలూన్ ఆర్చ్‌ని సృష్టించుకోవాలి. రెడీమేడ్‌గా కూడా ఈ ఆర్చ్‌లు దొరుకుతాయి. ఈ బెలూన్స్ కూడా బంగారం, తెలుపు, మెరిసే బెలూన్స్ మరింత పాజిటివ్ ఎనర్జీని కలిగిస్తాయి.



కొవ్వొత్తులు
స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి కూర్చున్నప్పుడు అక్కడి వాతావరణం హాయిగొలిపే అనుభూతిని ఇవ్వాలి. ఇందుకు ఫ్లేమ్‌లెస్, సెంటెడ్ క్యాండిల్స్ ఎంతగానో తోడ్పడతాయి. అందుకని, ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం మంచిది. న్యూ ఇయర్‌లోకి అడుగిడే కొత్త సమయంలో ఈ కొవ్వొత్తుల వెలుగులు అందరిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపుతాయి.



ఫన్ నెక్లెస్ లు
టేబుల్‌పై కొవ్వొత్తులు ఒకటే ఉంచితే సరిపోదు. ఆ టేబుల్‌పైన పరిచే రన్నర్ పై పూసల దండలను అమర్చడం, వేలాడదీయడం పండగ సంబరాన్ని తీసుకువస్తుంది. వీటిలో కూడా బంగారం, నలుపు, వెండి పూసల దండలను ఎంచుకోవడం మంచిది.



డిస్కో థీమ్
కొత్తసంవత్సరం అంటేనే ఒక జోష్‌తో నడవాలనుకుంటారు. న్యూ ఇయర్‌కి వెల్‌కమ్ చెప్పే సమయంలో డాన్స్ చేసే వీలుండేలా డిస్కో థీమ్‌ని అలంకరించుకోవాలి. ఇందుకు సియెర్రా వంటి కొన్ని డిస్కో బాల్స్ ఈ అలంకరణకు ఉపయోగించుకోవాలి.



పిల్లల కోసం ప్రత్యేకం
పార్టీలో పిల్లలు ఉంటే వారి కోసం.. వారి చేత నియాన్, పేస్టెల్ బెలూన్‌లు, రంగు రంగుల నాప్‌కిన్స్, కప్పులతో వారి పార్టీ ప్లేస్‌ను అలంకరించవచ్చు.

తెల్ల బంగారం
తెలుపు, బంగారు రంగులతో పార్టీ ప్లేస్‌ను మెరిసేలా అలంకరించండి. ఇందుకు షిమ్మరీ గోల్డ్ ఫ్రింజ్ కర్టెన్లను జోడించే ముందు డోర్ ఫ్రేమ్ పై భాగంలో తెల్లటి బెలూన్‌లను బ్లో అప్ చేయచ్చు.

స్ట్రింగ్ లైట్లు
బయటి వైపు స్ట్రింగ్ లైట్లను వేలాడదీసి, వాటిని మెరిసేలా చేయచ్చు. దీంతో బయటి వాతావరణం వెలుగులతో పండగ వాతావరణాన్ని నిండుగా కనిపంచేలా చేస్తుంది.

పేపర్ ప్లేట్స్
రంగు రంగుల పేపర్ ప్లేట్లను వాల్ డెకార్‌గా మార్చుకోవచ్చు. గోడపైన ఉల్లాసాన్ని కలిగించే రంగులను ఆకర్షణీయంగా అలంకరించుకోవడానికి చవకైన, సరైన మార్గం అవుతుంది.

రంగు రంగుల టిష్యూ
కొత్త కొత్త అలంకరణతో పార్టీ ప్లేస్‌ను ఉత్తేజంగా మార్చడానికి రంగురంగుల టిష్యూ పేపర్లు కూడా వాడచ్చు. పింక్, బ్లూ, వైట్ టిష్యూ పేపర్లను తీసుకొని, వాటిని ఒక్కొక్కటీ జోడిస్తూ దండలా అల్లుకోవాలి. దీనిని పార్టీ ప్లేస్‌లో వేలాడదీయాలి.

టేబుల్ క్లాత్
పింక్ గ్లిటర్ టేబుల్ క్లాత్ పరిచి, దాని పైన బంగారు, స్టార్ మోటిఫ్‌లతో ఉల్లాసభరితమైన థీమ్‌ని తీసుకురావచ్చు. దీంతో డిన్నర్ చేసే టేబుల్ న్యూ ఇయర్ వేడుకలో మరింత ప్రత్యేకతను నింపుకుంటుంది.



వెల్‌కమ్ 2024

అందరం కలిసి ఆహ్వానిద్దామా!

'ఆ.. ఏం న్యూ ఇయర్ అండీ...
తిని నిద్రపోక'...
'మేం ఎక్కడికీ వెళ్లం... ఎవరినీ పిలవం..
టీవీ చూసి నిద్రపోతాం'...
అంత నిర్లిప్తత... నిరాసక్తత ఎందుకు?
న్యూ ఇయర్ అంటే
కొత్త కాలెండర్.. కొత్త సంవత్సరం..
కొత్త ఉత్సాహం... అర్ధరాత్రి పొద్దుపొడుపు....
లోలోపల నిర్లిప్తత ఉంటే
కాలం బ్రైట్‌గా ఎలా షేక్‌హ్యాండ్ ఇవ్వగలదు?
మన కోసం 2024 అనే అతిథి వస్తోంది.
నలుగురితో కలిసి హుషారుగా ఆహ్వానించండి.
కుటుంబమంతా కలిసి సెలబ్రేట్ చేయండి.
మంచి ప్రారంభం సంతోషాలకు తొలిమెట్టు.

2024 వస్తోంది.
వస్తే? మనకేం సంబంధం?

అదేంటి? 2024 ఊరికే వస్తుందా? కొత్త కాల చక్రాన్ని తీసుకుని వస్తుంది. పండుగ సెలవులు, ఇంక్రిమెంట్ సమయాలు, ప్రమోషన్ల ఆంకాక్షలు, పరీక్షల రిజల్ట్‌లు, పై తరగతుల అడ్మిషన్లు, జాబ్ ఇంటర్వ్యూలు, అమెరికా వీసాలు, పెళ్లి ముహూర్తాలు, ఎండల మామిడి పండ్లు, వానలతో పారే ఏర్లు, దసరా సంబరాలు, అభిమాన హీరోల బ్లాక్‌బస్టర్లు... ఎన్నెన్ని తెస్తుందది. ఏమో... కుదిరితే ప్రజాహితమైన మరిన్ని పాలనా విధానాలు కూడా తేవచ్చు.

ఇవన్నీ ప్రత్యక్షంగానో పరోక్షంగానో మనతో ముడిపడి ఉంటాయి. అందుకే కొత్త సంవత్సరానికి ఉత్సాహంగా ఆహ్వానం పలకాలి. హేయ్ చెప్తూ వెల్‌కమ్ చేయాలి. మాకై మంచి మంచి సంతోషాలను మోసుకురా సుమా అని ఆకాంక్షించాలి.

నలుగురు ఉంటే సరదా
వేడుక సమయాల్లో ఎప్పుడూ నలుగురు ఉంటేనే సరదా. డిసెంబర్ 31 రాత్రి అంటే మరీ ఆర్భాటం అక్కర్లేదు. నిషా ఉండాలన్న నియమం లేదు. హాయిగా కుటుంబ సమేతంగా గడిపి, విందు భోజనంతో, చక్కని పాటలు వింటూ, కబుర్లు చెప్పుకుంటూ, ఆరుబయట చలిమంట వేసుకుంటూ గడిపి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించవచ్చు. లేదా సమీపంలో ఉన్న దగ్గరి బంధువులనో, ఆప్త మిత్రులనో లిమిటెడ్‌గా పిలిచి ఎంజాయ్ చేయవచ్చు. ఇష్టమైన మనుషులు ఉంటే మానసికంగా చాలా ఉత్తేజం ఉంటుంది. మరీ ముఖ్యం... ఇవాళ చాలా మంది మిత్రుల పిల్లలు అమెరికాలో ఉంటున్నారు. భార్యాభర్తలు మాత్రమే ఇక్కడ ఉంటున్నారు. అలాంటి మిత్రుల్ని పిలిచి ఈ సంతోష సమయాలను పంచవచ్చు.

అలంకరణలూ ఆనందమే
కొత్త సంవత్సరం కొత్త కాంతులు తేవాలని అందరికీ అనిపిస్తుంది. అలాంటి సమయాల్లో ఇంటిని డల్‌గా ఉంచొద్దు. చక్కగా సర్దుకోవాలి. పాత సామాన్లు తీసి బయట పారేయాలి. వీలైతే కొత్త కర్టెన్లు, బెడ్‌షీట్లు మార్చవచ్చు. రంగు కాగితాలు, బెలూన్లు శోభను తెస్తాయి. మార్కెట్‌లో లేదా అమేజాన్‌లో తక్కువ ధరకే సీరియల్ లైట్లు దొరుకుతున్నాయి. అవి కొన్ని ఇంట్లో వెలిగిస్తే చాలా బాగుంటుంది. మంచి అగర్‌బత్తీలతో, రూమ్ స్ప్రేయర్లతో ఇంటిని పరిమళ భరితం చేసి కొత్త సంవత్సర ఆగమన ఘడియలకు సిద్ధమవ్వాలి.

మంచి విందు.. చాలా పసందు
నలుగురూ కలిసి ఇలాంటి సమయంలో ఛలోక్తులతో, చతురోక్తులతో వంట చేస్తే బాగుంటుంది. ఆడవాళ్లకు యథావిధిగా వంట భారం అప్పజెప్పకపోవడమే మంచిది. పార్టీలు గట్రా ఉంటే స్నాక్స్ బయట నుంచి తెప్పించుకున్నా మెయిన్ కోర్స్‌ను ముచ్చట కొద్దీ వండుకోవచ్చు. అదో పద్ధతి. లేదంటే మిత్రులు కొన్ని పదార్థాలు వండుకుని వస్తే, కొన్ని పదార్థాలు మనం వండవచ్చు. కష్టమూ సంతోషమూ పంచుకున్నట్టు అవుతుంది. చివరలో కేక్ ఎలాగూ కట్ చేస్తారనుకోండి.

పాటలూ ఆటలూ
దాగివున్న విద్యలు బయటపెట్టే సందర్భాలు ఇవి. ఎప్పుడో కాలేజీ రోజుల్లో పాడి ఉంటారు. ఇప్పుడు పాడండి. ఏవో ఇష్టమైన డైలాగులు అభినయించి ఉంటారు. ఇప్పుడూ చేయండి. పిల్లలతో కలిసి సరదాగా నాలుగు స్టెప్పులేయండి. ఇరుగు పొరుగుకు అభ్యంతరం లేని మోతాదులో సందడి చేయండి. వినడానికి ఘంటసాల, పి.సుశీల డ్యూయెట్లు, ఇళయరాజా తమిళ పాటలా అనే వాదనలు కూడా ఇలాంటి సమయాల్లో బాగుంటాయి.

చివరగా -
నిద్ర పోయే ముందు మనస్ఫూర్తిగా లోకంలో ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో సంతోషంగా ఉండాలని కామనలు సృష్టికి తెలపండి. అలకలు, ఫిర్యాదులు ఏవైనా ప్రకృతికి ఉంటే దాని మనసు మెత్తబడేలా మన స్ఫూర్తిగా అందరి కోసం ప్రార్థన చేయండి.

ప్రకృతి వింటుంది. కాలానికి చెబుతుంది. సృష్టి శిరసావహిస్తుంది. శుభమ్.


నీనా సింగ్

చారిత్రక అడుగు

అంకితభావమే ఆభరణమై...

అల్లరికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఆ ఇల్లు నీనా రాకతో నిశ్శబ్దంలోకి వెళ్లిపోయేది.

ఆ ఇంట్లోని పిల్లలు ఎక్కడి వాళ్లు అక్కడ కూర్చుని పాఠ్యపుస్తకాలు చదువుతూ కనిపించేవారు.

పెద్ద అక్క అంటే మాటలా మరి!

అక్కయ్య అంటే ఆప్యాయత, అనురాగం మాత్రమే కాదు క్రమశిక్షణ కూడా.

ఆ క్రమశిక్షణే ఆమెను పోలీస్‌శాఖలోకి అడుగు పెట్టేలా చేసింది. వివిధ హోదాల్లో మంచి పేరు తెచ్చుకునేలా చేసింది.

తాజాగా...

సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్‌గా చరిత్ర సృష్టించింది నీనా సింగ్...

నీనా సింగ్‌ది బిహార్ రాష్ట్రం. కుటుంబ సభ్యుల్లో తనే పెద్ద. తమ్ముళ్లు, చెల్లెళ్లకు అమ్మ తరువాత అమ్మ. నీనా తండ్రి బిహార్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో ఉండేవారు. తల్లి గృహిణి. పట్నా ఉమెన్స్ కాలేజీ, దిల్లీలోని జేఎన్‌యూలో చదివిన నీనా సింగ్ 'దిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎం.ఫిల్. కోసం చేరింది.

హార్వర్డ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసింది.

రాజస్థాన్ క్యాడర్, 1989 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్ అయిన నీనా సింగ్ పోలీస్‌శాఖలో అడుగు పెట్టిన తొలిరోజు నుంచి పాదరసంలా చురుగ్గా ఉండేది. సివిల్ రైట్స్ అండ్ యాంటి–హ్యూమన్ ట్రాఫికింగ్ ఏడీజీ(ట్రైనింగ్), డీజీగా పని చేసింది. రాజస్థాన్‌లోని డీజీ ర్యాంక్ పొందిన తొలి మహిళా అధికారిగా గుర్తింపు పొందింది. రాజస్థాన్ స్టేట్ కమిషన్ ఫర్ ఉమెన్‌లో పనిచేసింది. కమీషన్ సభ్యులు వివిధ ప్రాంతాలకు వెళ్లి మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కార్యాచరణను రూపొందించింది. పాండమిక్ కాలంలో రాజస్థాన్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ(హెల్త్)గా బాధ్యతలు నిర్వహించింది. జాయింట్–డైరెక్టర్ ఆఫ్ సీబీఐగా పీఎన్‌బీ స్కామ్, నీరవ్ మోదీ కేసులకు సంబంధించిన ఇన్వెస్టిగేషన్‌లలో కీలకపాత్ర పోషించింది.

నాన్న స్ఫూర్తితో...

ఇంటి వాతావరణం మన కలలకు ఊపిరిపోస్తుంది. నాన్న సివిల్ సర్వీస్‌లో ఉండడం వలన ఎన్నో విషయాలు చెప్పేవారు. ఆయన ద్వారా ఎంతోమంది ఐకానిక్ ఆఫీసర్‌ల గురించి తెలుసుకునే అవకాశం వచ్చింది. ఈ క్రమంలోనే సివిల్ సర్వీస్‌లో చేరాలనే లక్ష్యం ఏర్పడింది. కెరీర్‌కు సంబంధించి వేరే ఆలోచనలు ఏవీ ఉండేవి కాదు. నా ఏకైక లక్ష్యం సివిల్ సర్వీస్ అని గట్టిగా నిర్ణయించుకున్నాను. ఎందుకంటే సివిల్ సర్వీస్‌లో విస్తృతంగా పనిచేసే అవకాశం దొరుకుతుంది. ఖాకీ యూనిఫాం అంటే నాకు చిన్నప్పటి నుంచి ఇష్టం. ఖాకీ యూనిఫాంలోఉన్న వారిని చూస్తే అపురూపంగా అనిపించేది. యూనిఫాం ఎప్పుడూ ఇతరులను ఇన్‌స్పైర్ చేస్తూనే ఉంటుంది. దీనికి ఒక ఉదాహరణ...నేను సిరోహి ఎస్పీగా పనిచేస్తున్నప్పుడు ఒక అమ్మాయి నా దగ్గరకు వచ్చి నాకు మీలాగే పోలీస్ ఆఫీసర్ కావాలని ఉంది అన్నప్పుడు సంతోషంగా అనిపించింది. పోలీస్ ఉద్యోగం అంటే శాంతిభద్రతలను కాపాడడం మాత్రమే కాదు రకరకాల సమస్యలు ఎదుర్కొనే ప్రజలకు ధైర్యాన్నీ, భరోసానూ ఇవ్వడం కూడా.

– నీనా సింగ్

'సివిల్ సర్వీస్‌లో ఉన్న మా నాన్నను చూస్తూ పెరిగాను. నేను ఐపీఎస్ చేయాలనుకోవడానికి నాన్న స్ఫూర్తిగా నిలిచారు. చదువుకు సంబంధించిన విషయాలపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టేవారు. మమ్మల్ని దగ్గర ఉండి చదివించేవారు. ఇంట్లో ఇతరత్రా విషయాల కంటే చదువుకు సంబంధించిన విషయాలే ఎక్కువగా మాట్లాడుకునేవాళ్లం' అంటుంది నీనా సింగ్.

తన ఉద్యోగప్రస్థానంలో మహిళా సాధికారత భావన కలిగించే ఏ అవకాశాన్నీ, సందర్భాన్నీ వదులుకోలేదు నీనా సింగ్. ఆమె మాటలతో స్ఫూర్తి పొందిన వాళ్లు ఎంతోమంది ఉన్నారు. నీనా సింగ్‌ను భారతప్రభుత్వం 2015లో 'ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్' 2020లో 'విశిష్టసేవా పురస్కారం'తో సత్కరించింది.

నోబెల్ విజేతలతో కలిసి పరిశోధన

పోలీసుల పనితీరులో రావాల్సిన మార్పులు, ప్రజలకు మరింత చేరువయ్యే మార్గాల గురించి 'మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'కి సంబంధించిన ప్రాజెక్ట్‌లో నీనా సింగ్ భాగం అయింది. తన పరిశోధన తాలూకు అంశాల ఆధారంగా ఎన్నో పోలీస్‌స్టేషన్‌లలో మార్పు తీసుకువచ్చింది. నోబెల్ బహుమతి గ్రహీతలు అభిజిత్ బెనర్జీ, ఎస్తేర్ డఫ్లోతో కలిసి 'ది ఎఫిసియెంట్ డిప్లాయ్‌మెంట్ ఆఫ్ పోలీస్ రిసోర్సెస్' అంశంపై పరిశోధన పత్రాలు రాసింది. హార్వర్డ్‌లో చదివే రోజుల నుంచి వారితో నీనా సింగ్‌కు పరిచయం ఉంది.

● ముగ్గు - ముచ్చట


పంట యశోద
ఓబనపల్లె, రైల్వేకోడూరు,
అన్నమయ్య జిల్లా



15 చుక్కలు
3 వరుసలు
3 వచ్చేవరకు


జి. సుహాసిని
సర్కిల్‌పేట,
మచిలీపట్నం


15 చుక్కలు
15 వచ్చే వరకు




17 చుక్కలు
1 వచ్చేవరకు
వరస చుక్కలు

పి. ఉష
బెంగళూరు




ఎల్. రమాదేవి
వైరా
ఖమ్మం జిల్లా

21 చుక్కలు
11 వచ్చే వరకు
మధ్య చుక్క



ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా: ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్–34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

లైఫ్@360



ఆరోగ్య ప్రసాదాలు

ధనుర్మాసం

ధనుర్మాసంలో చేసే పూజలకు తగ్గట్టుగానే తులసీతీర్థం, చక్కెర పొంగళి, కట్టె పొంగలి, దద్దోజనం, పులిహోర తదితర పోషక విలువలుండే ప్రసాదాలను ఆరగిస్తారు. అలంకార ప్రియుడైన శ్రీమహావిష్ణువును ఆరాధించడంలో స్వామివారికి ఇష్టమైన ప్రసాదాలను అర్పించడం ఎంతటి పుణ్య ఫలమో, అంతటి ఆరోగ్యబలం కూడా.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్దేశించి ఈ ధనుర్మాసంలో అందిస్తున్న ప్రసాదాలు ఎన్నెన్నో పోషక విలువలతో ముడిపడి ఉండటం విశేషం. తీర్థం.. ప్రసాదంగా మనం స్వామి వారికి సమర్పించి స్వీకరించే వీటిలో ప్రతి పదార్థానికి చక్కటి ఔషధగుణాలున్నాయి.



తులసి తీర్థంతో మానసిక బలం

ఆలయాల్లో దేవుడ్ని దర్శించుకున్న తర్వాత అర్చకుడు ఇచ్చే తీర్థమే తులసీ తీర్థం. దీనినే భక్తులు తొలి ప్రసాదంగా భావిస్తారు. తులసి పత్రాలు, కర్పూరం.. యాలిక బీజాలను కలిపి తీర్థంగా ఇస్తుంటారు. ఇది మానసిక ఉద్వేగాలను అదుపులో ఉంచుతుంది. దగ్గు, ఆస్థమా, చర్మవ్యాధులు తీర్థ సేవనంతో నయమవుతాయి. కడుపులో క్రిముల నివారణవుతాయి. కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం కలుగుతుంది. మానసిక వేదన నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరమాన్నం.. పరమ ఔషధం..

పాలు, బియ్యంలో బెల్లం లేదా పంచదార వేసి చేసేదే పరమాన్నం. ఇందులో బాదం పప్పు, యాలకులు, పచ్చికొబ్బరి వేస్తారు. దేహానికి బలం, చక్కని కాంతిని ఇస్తుంది. ఆలోచన శక్తిని పెంచుతుంది. వాత, పైత్యాలను తగ్గిస్తుంది.



ప్రతి 100 గ్రాముల బియ్యంలో 78 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 8.5 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. 100 గ్రాముల బెల్లంలో 11.4 మిల్లీ గ్రాముల కేలరీలు, ఇనుము ఉన్నాయి దీనికి పుష్టిని ఇచ్చే గుణం ఉంది. వాత రోగాలు నివారణవుతాయి. బాదంలో బలాన్ని చేకూర్చే గుణం ఉంది. ఉత్సాహం పెరగడంతో పాటు నరాల బలహీనత, రక్తపోటు తగ్గుతుంది.

జ్వరాలు రాకుండా దద్దోజనం



తాళింపు పెట్టిన పెరుగన్నమే దద్దోజనం, ఆవు పాలను మరగకాచి చల్లార్చి తోడుపెట్టిన పెరుగులో మిరియాలు, ఇంగువ, శొంఠి మొదలైన వాటిని అన్నంలో కలుపుతారు. దానిని ఆవునెయ్యితో పోపుపెడతారు. ధనుర్మాసంలోని రెండోపక్షంలో దీనిని ప్రసాదంగా నివేదిస్తారు మంచు, చలి ఎక్కువగా ఉండే ఈ సమయంలో దద్దోజనం తీసుకోవటం వల్ల జలుబు, విష జ్వరాలు, శీతల జ్వరం రాకుండా నిరోధిస్తుంది.

అరుగుదలకు పులిహోర..



బియ్యంతో అన్నం వండిన తర్వాత దానికి పసుపు, నూనె, ఆవాలు, ఉప్పు, కరివేపాకు, శెనగపప్పు తదితరాలని కలిపి చేస్తారు. దీని వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఆకలి పెరుగుతుంది. కాలేయానికి మంచిది. జలుబు, తుమ్ములు, ఉబ్బసం, దగ్గు నుంచి ఉపశమనం కలుగుతుంది.

కట్టె పొంగలితో కీళ్లజబ్బులు నయం



ధనుర్మాసంలో చలి, మంచు ఎక్కువగా ఉంటాయి. కట్టెపొంగలిని తినడం వల్ల జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది. కీళ్ల జబ్బులు తగ్గుతాయి. దగ్గు, జలుబు రాకుండా చేస్తుంది.

చక్కటి ఔషధం చక్కెర పొంగలి



బియ్యం, పెసరపప్పు సమానంగా పోసి ఆవునేతితో ఉడికించి అందులో పంచదార, ద్రాక్ష, పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు, యాలకులు వంటి సుగంధ ద్రవ్యాలు వేసి చేసే చక్కెర పొంగలిని సేవించడం వల్ల దేహపుష్టి కలుగుతుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది. శూల (నొప్పి)ని, జ్వరాన్ని హరిస్తుంది. పచ్చకర్పూరం వల్ల ఆహారం తేలిగ్గా జీర్ణమవుతుంది. కఫాన్ని, శరీరంలోని మంటల్ని నిరోధిస్తుంది.

పాతకు పాతర... కొత్తదనానికి స్వాగతం

మరో రెండు రోజులలో పాత సంవత్సరం ముగిసి, కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నాం. ఈ సంవత్సరం లో మనం చేసిన మంచి ఏమిటి, ఎంతమందికి సాయం చేశాం, ఇంటిలోని వారికి, చుట్టుపక్కల వారికి మన వల్ల ఎంత సంతోషం కలిగించాం, ఆఫీసులో మన పని తీరుతో మెప్పు పొందగలిగామా..? ఇవన్నీ మంచి విషయాలయితే ఇందుకు విరుద్ధంగా జరిగినవన్నీ పాత జ్ఞాపకాలే.. అలాంటి వాటన్నింటినీ మన మెదడు నుంచి చెరిపేద్దాం. ఈ సంవత్సరం మన మాటల వల్ల, చేతల వల్ల ఇతరులకు కలిగించిన అశాంతిని, బాధను ఇంతటితో ముగించేద్దాం. మన నిర్లక్ష్యపు, నిర్లిప్తతతో కూడిన పనితీరు, మాటతీరుకు స్వస్తి చెబుదాం. కొత్త సంవత్సరంలో తీసుకోబోయే కొత్త నిర్ణయాలకు కట్టుబడి ఉందాం.

రోజుకు కనీసం ఒక్కటైనా మంచిపని చేయడం... ఇతరులకు మంచి జరిగే పని కావచ్చు, మనకు సంతోషాన్నిచ్చే పని కావచ్చు. ఇష్టమైన పాట వినడం ద్వారా మనసును ఆహ్లాదపరుచుకోవచ్చు. ఇది మానసిక సంతృప్తి మాత్రమే కాదు, దేహం పనితీరును నిర్దేశిస్తుంది. గుండె స్పందనలు లయబద్ధంగా సాగడానికి దోహదం చేస్తుంది. మరో ముఖ్యమైన విషయం మంచి వ్యక్తుల సాంగత్యం. మంచి వ్యక్తిని గుర్తించడం ఎలా అనేదే పెద్ద సమస్య. మంచిచెడుల విశ్లేషణ విషయంలో ఎవరి విచక్షణ వారిదే. ఆ రోజు గడిపిన సమయంలో చర్చకు వచ్చిన అంశాల ఆధారంగా మన క్వాలిటీ టైమ్‌ను అంచనా వేసుకోవచ్చు. ఎంత సమయం నిరుపయోగంగా గడిచింది, ఎంత సమయం ఉపయుక్తంగా గడిచింది అనే స్వీయలోచన చేసుకోవడం ఆరోగ్యకరమైన జీవితానికి మరొక సోపానం. అలాగే... కొత్తగా పరిచయం అయిన వారిని అనుమానించడానికి ముందు అభిమానించడం అలవాటు చేసుకోవాలి. మంచి ఆహారం, మంచి నిద్ర, చక్కటి వ్యాయామం, మంచి మనుషుల సాంగత్యం, మంచి పని చేయడం, మంచిని పంచడం, న్యూస్ ఓవర్ డోస్‌కు దూరంగా ఉండడం. .. ఈ ఏడు నియమాలు గుండెను హాయిగా పనిచేసుకోనిస్తాయి.



రోజూ రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు ఒక డైరీలో లేదా కాగితం మీద ఆ రోజు మనకు ఎదురైన మంచి అనుభవాలు, మనం చేసిన మంచి పనులు, సంతోషాన్నిచ్చిన విషయాలు రాసుకోవాలి. అలాగే బాధ కలిగించిన విషయాలను ఒక కేటగిరీలో, ఒత్తిడి, చికాకు కలిగించిన వాటిని ఒక కేటగిరీలో, వాటికి పరిష్కారాలను మరో కాలమ్‌లోనూ రాసుకోవాలి. వాటన్నింటినీ ఒకసారి చూసుకుని రేపటి రోజున చేయాల్సిన పనులను నోట్ చేసుకోవాలి. సింపుల్‌గా చెప్పాలంటే... డైరీ రాసుకున్నట్లేనన్న మాట. ఇలా రాయడం వల్ల మెదడు తేలికపడుతుంది. స్మార్ట్ ఫోన్‌లో వచ్చిపడిన మంచి–చెడు, అవసరం ఉన్న– అవసరం లేని మెసేజ్‌లు, వీడియోలు, ఫొటోలను వర్గీకరించుకుని డిలీట్ చేస్తూ ఫోన్ మెమరీ బరువు తగ్గించుకున్నట్లే ఇది కూడా. దీనిని కేవలం రోజుకే పరిమితం చేసుకోకుండా ఈ సంవత్సరం జరిగిన అన్ని సంఘటనలకూ, అన్నిరోజులకూ విస్తరించుకుంటే మంచిది.

హెల్త్ టిప్స్



- గోరింటాకు, జుత్తుకు సహజసిద్ధమైన రంగుగానే కాకుండా, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ నివారణలోనూ బాగా తోడ్పడుతుంది. వెంట్రుక కుదుళ్లను పటిష్ఠం చేయడం ద్వారా ఇది చుండ్రును, జుత్తు రాలడాన్ని నివారిస్తుంది.



- గొంతులో మంట, ఆస్తమా. జ్వరం వంటి సమస్యలకు సబ్జా గింజలు నీటిలో నానబెట్టి తీసుకుంటే విముక్తి.
- అదేవిధంగా బీపీ అదుపులో ఉండాలన్నా సబ్జా గింజలు తీసుకుంటే మంచిది. వీటిలో ఒమెగా -3 ఫ్యాటీ యాసిడ్లు సాల్మన్ చేపల్లో కంటే ఎక్కువగా లభిస్తాయి. ఈ ఆమ్లాలు ఎక్కువగా తీసుకోవడం వలన హృదయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.



- వేపాకు యాంటీ సెప్టిక్‌గానూ, ఇన్‌సెక్టిసైడ్‌గానూ పని చేస్తుంది. వేపాకు పొడిని నీళ్లల్లో కలిపి చల్లితే ఎన్నోరకాల క్రిమి కీటకాలు ఇంటికి దూరంగా వెళ్లిపోతాయి. వేపాకుల్ని నీటిలో వేసి మరిగించి స్ప్రే చేస్తే దోమల బెడద తప్పుతుంది. వేపాకు పొడిని పేస్ట్‌గా చేసి వాడితే పలు రకాల చర్మ సమస్యలు, మొటిమలు, ఎగ్జిమాల బాధలు తప్పుతాయి.



- కలబంద గుజ్జు ఒక సహజసిద్ధమైన కండీషనర్. మాయిశ్చరైజర్ కూడా. ఈ గుజ్జును చర్మం మీద, మాడు మీద రుద్దితే, చర్మ వ్యాధులు, చుండ్రు సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. ఈ గుజ్జుతో కాలిన గాయాలు కూడా త్వరగా మానిపోతాయి.

జలుబు, దగ్గా?

నారింజతో చెక్ పెట్టండి!

చలికాలంలో వచ్చే సాధారణ సమస్యలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, బొంగురుపోవడం వంటి సమస్యలను కలిగిస్తుంది. అయితే చలికాలంలో రోజూ పండ్లు తింటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అదీ పుల్లటి నారింజ పండు. నమ్మశక్యంగా లేకున్నా ఇది నిజం. అదెలాగో చూద్దామా..

అసలే చలికాలం కదా... నారింజ తింటే జలుబు వస్తుందనే భయంతో ఎక్కువ మంది తినడం లేదు. అయితే చలికాలంలో నారింజ పండ్లు తినడం చాలా మంచిదని వైద్యనిపుణులు చెబుతున్నారు. జలుబు–దగ్గు మొదలైన వాటి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ముఖ్యంగా ఊపిరితిత్తులలో కఫం ఉంటే నారింజ మీకు ఔషధం.

శీతాకాలంలో నారింజ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. నిజానికి నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి శరీరం లోపల నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ప్రతిరోజూ రెండు నారింజలను తింటే, మీ రోజువారీ మోతాదుకు తగ్గ విటమిన్ సి లభిస్తుంది. ఫలితంగా శరీరం లోపల బలం పెరుగుతుంది.



ఇది కాకుండా, నారింజలో యాంటీ ఆక్సిడెంట్ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది మీ శరీరంలో మంట లేదా ఇన్ఫెక్షన్ వంటి వాటికి గొప్ప ఉపశమనాన్ని ఇస్తుంది. నారింజ పండ్లను తినడం వల్ల ముఖం, ముఖంపై ఉండే మొటిమలు మాయమవుతాయి. ఇది శరీరాన్ని ఎక్కువసేపు తేమగా ఉంచుతుంది. ముఖంపై పగుళ్లు, పొడిబారడం వంటి సమస్యలను ఇది సరిచేస్తుంది. నారింజ పండ్లను ఉదయం ఖాళీ కడుపుతో తినకూడదు. ఇది మీ శరీరంలో ఎసిడిటీకి దారితీస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా దెబ్బతీస్తుంది. పూర్తి ప్రయోజనాలు పొందాలంటే మధ్యాహ్నాం పూట ఈ పండును తినడం మంచిది. అయితే మంచిది కదా అని రోజుకు రెండు పండ్ల కంటే ఎక్కువ తినకూడదు. అలా తినడం వల్ల ఇతర సమస్యలు వస్తాయి.

సినిమా



● 'కల్కి'లో ప్రభాస్

సంక్రాంతికి డబుల్ ధమాకా

